


18వ వసంతంలోకి...
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
శనివారం 21 సెప్టెంబరు 2024 పేజీలు 8

# రాష్ట్ర అభివృద్ధే కూటమి అజెండా

- గాడి తప్పిన రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నాం
- జగన్ పాలనంతా విధ్వంసకాండ
- సుపరిపాలన కోసం యజ్ఞంలా పని చేస్తున్నాం
- ప్రతి కుటుంబానికి సంక్షేమ, అభివృద్ధి ఫలాలు
- అక్టోబర్‌లో గ్రామసభల ద్వారా అర్హులకు పించన్లు
- కల్లుగీత కార్మికులకు మద్యం దుకాణాల్లో 10 శాతం రిజర్వేషన్
- కల్తీ నెయ్యితో తిరుమల పవిత్రతను పూర్తిగా దెబ్బతీశారు
- మద్దిరాలపాడు 'ఇది మంచి ప్రభుత్వం'లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



సూర్యప్రతినిధి, ఒంగోలు

ప్రతి కటుంబానికి సంక్షేమ పథకాలు అందాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందించేందుకు యజ్ఞంలా పని చేస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. గత పాలకుల దోపిడీ, దౌర్జన్యాలు, దుర్మార్గాలతో గాడితప్పిన రాష్ట్రాన్ని మళ్లీ గాడిన పెట్టేందుకు, నిండు మనసుతో ప్రజలు ఆశీర్వదిస్తే రాష్ట్రాన్ని నెంబర్ 1గా చేసి చూపుతామని స్పష్టం చేశారు. మద్దిరాలపాడులో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో సిఎం పాల్గొన్నారు. గ్రామంలో ప్రజల ఇళ్లకు వెళ్లి వారి కుటుంబ పరిస్థితులు, యోగ క్షేమాలను గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని ఆంజనేయస్వామిని దర్శించుకున్న అనంతరం గ్రామస్తులతో ముఖాముఖి నిర్వహించి అక్కడికక్కడే సమస్యలను పరిష్కరించారు. అనంతరం ప్రజలనుద్దేశించి సీఎం చంద్రబాబు ప్రసంగించారు. నేను చాలా మంది సీఎంలను చూశాను కానీ గత ప్రభుత్వంలో ఉన్నటువంటి సీఎంను ఎప్పుడూ చూడలేదు. ఎప్పుడైనా ప్రజల మధ్యకు వచ్చారా... మీ సమస్యలు అడిగి తెలుసుకున్నారా... పరిష్కరించారా... ఎక్కడికన్నా వెళ్తే ఆ పరిసరాల్లో చెట్లు నరికించేవారు... ప్రజలు ఎవరూ చూడకుండా పరదాలు కట్టించేవారు... ఇష్టమున్నా, లేకున్నా ప్రజలు ఆయన సభలకు రావాలి, లేదంటే ఇంటికి వచ్చే నీళ్లో, రేషన్ కట్ చేస్తారు... ఆ అరాచకాలన్నీ భరించలేక ప్రజలు వారి ప్రభుత్వాన్ని భూస్థాపితం చేశారన్నారు. పాలనలో మార్పులు తీసుకొచ్చి, ప్రజలకు మరింత సేవ అందించాలని నేను, నా మిత్రుడు పవన్ కళ్యాణ్, నరేంద్రమోదీ నిర్ణయించుకున్నామని చెప్పారు. మీ సమస్యలు నేరుగా తెలుసుకుని పరిష్కరించడానికే మీ వద్దకు వస్తున్నానని తెలియజేశారు. ఈ ప్రభుత్వం పేదల కోసమే ఉంది. గత ఐదేళ్లు ఊరికో సైకో తయారయ్యాడని, ఎదురుదాడి చేస్తే భయపడటం కాదు... తాటతీస్తానని హెచ్చరించారు.

**సొంతింటి కల సాకారం చేస్తాం**

'ఈ గ్రామంలో 200 కుటుంబాలకు ఇళ్లులేవు వారందరికీ స్థలం ఇచ్చి ఇళ్లు నిర్మించి

మిగతా 3లో



## మీ బిడ్డలను గోరంట్ల రవికుమార్ చదివిస్తాడు

**ఇద్దరి పిల్లల భవిష్యత్తుకు అండగా ప్రభుత్వం**

**ఓ తల్లికి సీఎం చంద్రబాబు భరోసా**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : అధైర్యపడొద్దు, మీ ఇద్దరి బిడ్డలను హర్షిణీ విద్యాసంస్థల అధినేత గోరంట్ల రవికుమార్ చదవిస్తాడని, పూర్తిగా ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఓ తల్లికి భరోసాను ఇచ్చారు. నాగులుప్పలపాడు మండలం మద్దిరాలపాడు గ్రామంలో జరిగిన ఇది మంచి ప్రభుత్వం సభలో జరిగిన సన్నివేశం. నా ఇద్దరి బిడ్డలను అతి కష్టం మీద చదివించుకుంటున్నానని, ప్రస్తుతం 10వ తరగతి అయిపోయిందన్నారు. దీంతో చంద్రబాబు నాయుడు స్పందిస్తూ మీ పిల్లోడిని ఇంటర్‌కు హర్షిణీ కళాశాలలో చేర్పించు, గోరంట్ల రవి చూసుకుంటాడని, ఇదే విధంగా మీ ఇద్దరి బిడ్డల చదువులు, భవిష్యత్తుకు ప్రభుత్వం అండగా ఉంటుందని చంద్రబాబు నాయుడు ఆ తల్లికి భరోసాను ఇచ్చారు.






## సీఎం ఆప్యాయ పలకరింపు

**మద్దిరాలపాడులో పేదల ఇంటికి సీఎం చంద్రబాబు**

**స్థితిగతులు పరిశీలన, ఆర్థిక పరిస్థితిపై ఆరా**

**ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా**

ఒంగోలు, మేజర్‌న్యూస్: పేదల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పునరుద్ఘాటించారు. శుక్రవారం మద్దిరాలపాడు వచ్చిన ఆయన గ్రామంలోని పేదల ఇళ్లకు వెళ్లి వారి జీవన స్థితిగతులను పరిశీలించి, ఆర్థిక పరిస్థితిపై ఆరా తీశారు. ఈ క్రమంలో ఖాజావళి, పటాన్ బీబీ సారా దంపతుల ఇంటికి వెళ్లారు. గత తెదేపా ప్రభుత్వ హయాంలో 2016-17లో ఎన్టీఆర్ హౌసింగ్ పథకంలో తమకు పక్కా ఇల్లు మంజూరైనదని తెలిపారు. అప్పట్లో రూ.84,850ల బిల్లును ప్రభుత్వం తమకు చెల్లించిందని,

మిగతా 3లో



## ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన

**త్వరలోనే 40 వేల విద్యుత్ మోటార్ కనెక్షన్లు మంజూరు**

**సుమారు 17 వేల టీచర్ల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్**

**ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ల పెంపు, అన్నా క్యాంటీన్ల ప్రారంభం**

**అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తాం: మంత్రి గొట్టిపాటి రవికుమార్**





సంతమాగులూరు, మేజర్‌న్యూస్: వంద రోజుల ప్రభుత్వ పాలనలో చేసిన అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించేందుకు చేపట్టిన 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమాన్ని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రారంభించారు. మండలంలోని మినెకల్లు గ్రామసభలో ఆయన ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. గడచిన వందల రోజుల ప్రభుత్వ పాలనలో సుమారు 17 వేల టీచర్ల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ సామాజిక పింఛన్లు 4 వేలకు పెంపు వికలాంగుల పింఛన్లు 6 వేలకు పెంపు పూర్తిగా అవయవాలు పనిచేయక మంచానికి పరిమితమైన వారికి 15 వేలు పెంపు రాష్ట్రంలో పేదల ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్ల ఏర్పాటు అర్చకుల జీతాలు ఐదు నుంచి పదివేలకు పెంపు వంటి అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి చెందుతుందని తెలిపారు. గ్రామస్థాయిలో పంచాయితీలు బలంగా ఉంటేనే సమాజం అభివృద్ధి చెందుతుందని పంచాయతీల అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తున్నామని తెలిపారు. విజయవాడలో సంభవించిన ప్రకృతి విపత్తు సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు తన వయసును ఆరోగ్యానికి కూడా లెక్క చేయక పదిరోజులలోనే విజయవాడలో వరదలను తగ్గుముఖం పట్టే వరకు అక్కడే ఉండి ప్రజలకు

మిగతా 3లో

## వరద బాధితులకు అండగా వీజీఆర్ఎం కాలేజ్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్ : బాపట్ల వి.జి.ఆర్.ఎం.కాలేజీ వారు వరద బాధితులకు మేము సైతం అండగా ఉంటామని ముందుకు వచ్చి సీఎం రిలీఫ్ ఫండ్ కు 50116/-రూపాయలు చెక్కును బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజుకి అందజేశారు.ఈ కార్యక్రమంలో జనసేన సమన్వయకర్త నామన శివన్నారాయణ డైరెక్టర్స్ విజయ్ కుమార్, గిరిధర్, ప్రిన్సిపల్ ప్రసాద్, కాలేజీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మీకు తెలుసాపై అవగాహన కార్యక్రమం




బాపట్ల, మేజర్‌న్యూస్: హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై అవగాహన గ్రామసిరి టి ఐ సంస్థ వారు బాపట్ల జూనియర్ కళాశాల నందు నిర్వహించడం జరిగింది .ఈ అవగాహన కార్యక్రమంలో కె.వెంకటరావు ప్రాజెక్ట్ మేనేజర్ మాట్లాడుతూ హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబందం గూర్చి, సుఖ వ్యాధులు, చికిత్స గూర్చి, కండోమ్ యొక్క ఉపయోగము గూర్చి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ ఏక్ట్ 2017, ఏ ఆర్ టి మందులు, ఏపీ ఎస్ ఏ సి ఎస్ యాప్ ,టోల్ ఫ్రీ నెంబర్ 1097 గూర్చి విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రన్సిపల్ జి. కోటేశ్వరరావు, డి.వి.సుబ్బారావు ఐసీటీసీ కాన్సిలర్ జి. స్వాములు పీపీసీటీసీ కాన్సిలర్ ఏస్. నాగరాజ కుమారి, ఓ ఆర్ డబ్ల్యు ఫేక్ సర్తజ్ బేగం, గ్రామసిరి సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కు బాధితుడికి అందజేత



రేపల్లే, మేజర్‌న్యూస్: రేపల్లె మండలం ఉప్పూడి గ్రామానికి చెందిన సుఖవాసి శ్రీధర్ అనారోగ్యంతో బాధపడుతూ మంత్రి అనగాని సత్యప్రసాద్ దృష్టికి తీసుకు వెళ్లగా వెంటనే స్పందించిన మంత్రి అనగాని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టి కి తీసుకువెళ్లి 47,324 రూపాయలు సి.ఎం సహాయ నిధి నుంచి మంజూరు చేయించారు.ఆ చెక్కును టిడిపి నాయకులు అనగాని శివప్రసాద్ బాధితునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి లీగల్ సెల్ రేపల్లె నియోజవర్గ కన్వీనర్ న్యాయవాది వై ధర్మతేజ తదితరులు పాల్గొన్నారు.

# అసంపూర్తి భవనాలపై శ్రద్ధ చూపండి



బాపట్ల, మేజర్‌న్యూస్: మన ఇల్లు మన గౌరవం అనే నినాదంతో 100 రోజుల ప్రణాళికతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం బాపట్ల పురపాలక సంఘ కౌన్సిల్ హాల్ నందు బాపట్ల మునిసిపల్ కమీషనర్ వి. నిర్మల్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమమునకు బాపట్ల జిల్లా హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ జె. వి. ఎస్. ఆర్. కె. ప్రసాద్ హాజరై పి ఎం ఏ వై ఎన్టీఆర్ నగర్ లే అవుట్ ల నందు అసంపూర్తిగా నిలిచిపోయిన గృహాల యొక్క ప్రస్తుత పరిస్థితులు గురించి సిబ్బందితో చర్చించారు. యజమానులతో హౌసింగ్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది సమన్వయం చేసుకొని క్షేత్ర స్థాయిలో ఉన్నటువంటి సమస్యలు ఏవైతేవున్నాయో తెలు సుకోవాలని కోరారు .ఆర్థికంగా ఇబ్బంది పడుతూ నిర్మాణం చేపట్టలేక మధ్యలోనే ఆపివేసిన నిర్మాణాల యజమానులతో మాట్లాడి మెప్మా సి ఓ లు, ఆర్ పి ల సహకారంతో లబ్దిదా రులకు బ్యాంకు ఋణములు ఇప్పించి గృహాలను త్వరిత గతిన నిర్మాణం పూర్తి చేయడానికి అన్ని చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు .అసంపూర్తిగా ఉన్న గృహాలు త్వరితగతిన 100 % పూర్తి చేయడానికి అన్ని చర్యలు ఈ 100 రోజుల కార్యక్రమంలో తప్పనిసరిగా తీసు కోవాలని ఆదేశించారు. హౌసింగ్ ఏ ఈ.కె. సాహితి , మెప్మా సి ఓ లు, సచివాలయ సిబ్బంది, మెప్మా ఆర్ పి లు పాల్గొన్నారు.

# నాలుగవ రోజు కొనసాగిన స్వచ్ఛత హి సేవా కార్యక్రమం




బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఆచార్య ఎన్జీ రంగా విశ్వవిద్యాలయం, డాక్టర్ ఎన్టీఆర్ ఆహార విజ్ఞాన శాస్త్ర, సాంకేతిక కళాశాలలో స్వచ్ఛత సంస్కార స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నాడు స్థానిక కలెక్టర్ కార్యాలయం సమీపంలోని ఉద్యానవనంలో నాల్గవ రోజు సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చేతి తొడుగులు, చెత్త సంచులు తోటపని పనిముట్లతో ఉద్యానవనం చేరుకుని, ఉద్యానవనంలో గురువారం నాడు శుభ్రం చెయ్యగా మిగిలిన భాగాన్ని శుక్రవారం శుభ్రపరచడం జరిగింది. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్లాస్టిక్ పదార్థాలను చెత్తను సేకరించి పెరిగిన గడ్డీ మొక్కలు తొలగించారు. విద్యార్థిని విద్యార్థులకు సమాజ సేవ పట్ల ఉన్న ఉత్సాహానికి కళాశాల కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం సర్దార్ బేగ్ అభినందించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ విమల బీర, డాక్టర్ బ్లెస్సి సాగర్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు డాక్టర్ ఫణీంద్ర కుమార్, కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# అన్యక్రాంతమవుతున్న ఏబీఎం ఆస్తులను కాపాడండి: ఐ మాల్యాద్రి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్ నందు సీఐ ఆర్.అహ్మద్ జానీ మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సన్మానించారు బాపట్ల ఏ బి ఎం మిషనరీ ఆస్తుల కస్టోడియన్, పాఠశాల కరస్పాండెంట్ ఇనగలూరి మాల్యాద్రి. అనంతరం ఏబీఎం విద్యా సంస్థల ఆస్తులు కాపాడండి అని విజ్ఞప్తి చేశారు. ఏ బి ఎం విద్యా సంస్థల మిషనరీ ఆస్తులు కొంతమంది దురాశా పరులు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకుని, విద్యా సంస్థలకు ఆటంకం కల్పించు చున్నారని, వీరిమీద ఎఫ్ ఐ ఆర్ నెంబర్ 276/2024 నమో దు అయివున్నదని, వారిని వెంటనే అరెస్ట్ చేసి మాకు నాయ్యం చేయాలనీ ఇనగలూరి మాల్యాద్రి, పెరుమాళ్ళ శాంత ఆనంద కుమారన్, గుత్తి దేవ సహాయం, సంధి పోగు నిరంజన్, జిన్ని పోగు నెహెమ్యా లు పట్టణ సి ఐ ని కోరారు. సిఐ సానుకూలంగా స్పందించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

# మండల స్థాయి ఆటల పోటీలు ప్రారంభం




బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల మండల స్థాయి 14 సంవత్సరములు నుండి 17 సంవత్సరముల బాల బాలికల ఆటలు పోటీలు ఎం ఇ ఓ నిరంజన్ శుక్రవారం ప్రారంభించారు.20-09- నుండి 24-09.24 వరకు నిర్వహి స్తారని తెలిపారు.ఆయన మాట్లాడుతూ బాలికల అద్దెల టిక్స్, రన్నింగ్, షాట్ పుట్,డిస్కస్, జావెలిన్, లాంగ్ జంప్, హై జంప్, రెండు కేటగిరి లో నిర్వహిస్తారని. ప్రాథమిక స్థాయి నుండి క్రీడల పట్ల సానుకూల దృక్పథంతో ఎన్నో విజయాలు సాధించి వచ్చునని, పూర్తి అంకితభావం కఠోర శ్రమ వల్ల విజయ తీరాలకు చేరుకోవాలని, ఓటమి అనేది విజయానికి నాంది అని పేర్కొన్నారు. ఎం ఇ ఓ.2. ప్రసాదరావు మాట్లాడుతూ విద్యార్థి దశలో క్రీడలలో పాల్గొనుట ఒక అదృష్టం అని పూర్తిస్థాయి తర్ఫీదు, క్రమశిక్షణ అంకితభావం తో ప్రాక్టీస్ చేస్తే సాధించలేనిది అంటూ ఏమీ లేదని,ప్రతి ఒక్క విద్యార్థి శిక్షణతో పాల్గొంటే విజయం సాధించడం సాధ్యమని అన్నారు. మున్సిపల్ హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు రాజశ్రీ మాట్లాడుతూ విద్యార్థి దశ చాలా కీలకమైందని ఆటలలో పాల్గొనే విద్యా ర్థులు చదువులో కూడా చాలా తెలివి కలిగి ఉంటారని, ప్రతి విద్యార్థి క్రీడల పట్ల ఆసక్తి చాలా అవసరమని అన్నారు. కార్యక్రమంలో పీడీలు:కత్తి శ్రీనివాసరావు, ఎన్ టి. రాంబాబు, వివిధ మండలాల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట ఆచరణకు దరఖాస్తు

బాపట్ల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజాగళం 2024 కార్యక్రమము నందు రాష్ట్రంలోని వేద విద్యను అభ్యసించి నిరుద్యోగులుగా వుంటున్న వేద పండితులకు నిరుద్యోగ భృతి చెల్లించుటకు మ్యానిఫేస్టోలో నిర్ణయించినందున సదరు నిర్ణయం ప్రకారం రాష్ట్రంలోని నిరుద్యోగులుగా వున్న వేద విద్యార్థులకు నెలకు రూ.3000/- అందించుటకు ప్రభుత్వం వారు నిర్ణయించగా అట్టి నిరద్యోగుల వివరములు ధరఖాస్తు రూపంలో సమర్పించవలసినదిగా కమీషనరు, దేవాదాయ ధర్మాదాయ శాఖ వారు మెమో నెం.సి.ఓ.ఇ.- ఎడబ్ల్యుఎఫ్టి / 837/2024, తేది.18.09.2024 ద్వారా తెలిపారు.కావున బాపట్ల జిల్లా లోని వేద విద్యను అభ్యసించి నిరుద్యోగులుగా వున్న వారు వారి వివరములను జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి, బాపట్ల వారికి వారు అభ్యసించిన వేదము, ధృవపత్రము నకలు జత పరుస్తూ అర్జీలు 25.09.24 తేది నాటికి సమర్పించాలన్నారు. సంప్రదించవలసిన నెంబరు 9701674999 బి.ప్రసాద్ రెడ్డి, జూనియరు సహాయకులు దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి బాపట్ల.

## వాసవి క్లబ్ మాజీ అధ్యక్షులకు సన్మానం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం వాస వి ఆర్యవైశ్య కల్యాణ మండపంలో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో యక్కల వారి జోన్ సోషల్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన, ప్రార్థన ,వాసవి మాత గీతాలాపన, ప్రపంచం శాంతిగా ఉండాలని 2 నిమిషాలు మౌనం పాటించారు. కర్లపాలెం మాజీ వాసవి క్లబ్ ప్రెసిడెంట్ లు తునుగుంట్ల సుబ్బారావు, కె.రామకృష్ణ, కోడూరి చంద్ర ,తడికమల్ల విజయకుమార్ ,పానుగంటి సోమశేఖర్, నందీపాటి నాగమేల్లేశ్వరావు, రాయవరపు సుబ్బారావు, కొమ్మూరి మురళి,తునుగుంట్ల లలిత బాబు,జి వి గుప్తా ,భూమావాసులను సన్మానించి జ్ఞాపకలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ బొమ్మిశెట్టి లక్ష్మికుమారి, జోన్ చైర్మన్ యక్కల శ్వేత, ఆలపాటి అనూష ,చేబ్రోలు విజయలక్ష్మి, నాళం అనిత, తును గుంట్ల రామ్మోహన్ రావు,బొలిశెట్టి రాం బాబు ,యక్కల భారత్ ,తును గుంట్ల జగన్ తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోనే తిరుగులేని సంక్షేమ చరిత్ర సృష్టించిన కూటమి ప్రభుత్వం



నగరం, మేజర్‌న్యూస్: సంక్షేమ పింఛన్లను వేయి రూపాయిలకు పెంచి ఒకే రోజు 65.18 లక్షల మందికి 4 వేల రూపాయిలు వంతున అర్హులందరికీ అందించటం కూటమి ప్రభుత్వం దేశంలోనే తిరుగులేని సంక్షేమ చరిత్ర సృష్టించిం దని మండల ప్రత్యేక అధికారి బి. సైదానాయక్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బోరమాదిగపల్లి, సజ్జావారిపాలెం గ్రామ సచివాలయాల్లో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమం నిర్వహించారు. సైదానాయక్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తయిన సందర్భంగా నిరుద్యోగ యువతకు డిఎస్సీలో 16,437 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ, ఉద్యోగులకు ఒకటో తేదీనే జీతాలు, అన్న క్యాంటీన్ల ద్వారా పేదలకు రూ.5లకే ఆకలి తీర్చటంలాంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ప్రభుత్వం చేపట్టిందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ, బోరమాదిగపల్లి సర్పం చ్ చందోలు దేవదాసు, మండల తహశీల్దారు జి. నాంచార య్య, ఇన్‌చార్జి ఎంపీడీఓ వి. రమేష్‌బాబు, ఎఇపిఆర్&ఆ ర్‌డి ఎస్‌కె కరిముల్లా, కూటమి ప్రభుత్వ నాయకులు, పంచాయితీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సుషుమ్న క్రియా యోగ ధ్యాన శిక్షణ



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన స్థానిక టి ఎమ్ రావు ఉన్నత పాఠశాల నందు దివ్య బాబాజి, భీమ వరం ఫౌండేషన్ కు చెందిన ఏ ఉమాదేవి విచ్చేసి ఉపా ధ్యాయులకు విద్యార్థులకు సుషుమ్న క్రియ యోగ ధ్యాన శిక్షణ ఇచ్చారు. ప్రతిరోజు క్రమం తప్పకుండా అభ్యసన చేస్తే 49 రోజులలో అత్యున్నత ఫలితాలు వస్తాయని జ్ఞాపక శక్తి, ఆరోగ్యం,ఆనందం, ఉత్సాహం పెరిగి నూతన ఉత్తేజవంతులు అవుతారని వివరిం చారు.ఈ కార్యక్రమం భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము, ప్రముఖ సినీ నటుడు రజనీకాంత్ లాంటివారు ప్రశంస లు పొందిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీతారామరాజు జి జి ప్రసాద్,పాఠశాల కరస్పాండెంట్ పులికొండ మల్లికార్జున రావు,హెడ్మాస్టర్ చందు లూరి రామకోటేశ్వ రరావు,సిహెచ్ వి ఉమామహేశ్వరరావు,చేబ్రోలు శ్రీనివా సరావు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన

**మొదటి పేజీ తరువాయి** భరోసా ఇచ్చారని అన్నారు. వ్యవసాయ రంగానికి 9 గంటల పాటు నాణ్యమైన విద్యుత్తును అందిస్తున్నామని చెప్పారు. మిన్నికల్లు గ్రామ అభివృద్ధికి 4.20 కోట్ల నిధులను మంజూరు చేశామని వెల్లడిం చారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల అభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమన్నారు. త్వరలోనే డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలను అందించనున్నామన్నారు. అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని గడచిన వంద రోజులలో సాధించిన అభివృద్ధిని ప్రజలకు తెలియజేసేం దుకు ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని కలెక్టర్ వెంకటమురళి అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో చీరాల ఆర్డీవో సూర్యనారాయణరెడ్డి, ఎండిఓ లక్ష్మీదేవి, తహసీల్దార్ కె.రవిబాబు, బాపట్ల పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి తేలప్రోలు రమేష్‌బాబు, బాపట్ల పార్లమెంటు మహిళా టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి నాగబోతు సుజాత, కొనికి గోవిందమ్మ, ఎంపీపీ యూనిబర్ల ఎల్లమంద మాజీ ఎంపీపీ అట్లా చిన్న వెంకటరెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు చేవూరు వాసురెడ్డి, గ్రామ సర్పంచ్ గోవిందమ్మ, వసంత వేణుబాబు, కంచేటి మురళి తదితరులు పాల్గొన్నారు.

# సంక్షోభంలోనూ సంక్షేమం: ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర



కనిగిరి, మేజర్‌న్యూస్ : రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు కొనసాగిస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. మండలంలోని యడవల్లి గ్రామంలో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు అవ్వ,తాతల పింఛన్లు 4 వేలు, దివ్యాంగుల పింఛన్లు 6 వేలు పెంచినట్లు తెలిపారు. వైకాపా ప్రభుత్వం రద్దు చేసిన అన్నా క్యాంటీన్లు పునః రుద్ధరించినట్లు చెప్పారు. యడవల్లి గ్రామంలో పంచాయితీ నిధులతో రహదారులు నిర్మించాలని మౌలిక వసతులకు కృషి చేస్తానని తెలిపారు. యడవల్లి గ్రామానికి వచ్చే రహదారికి ఇరు వైపులా ఉన్న చిల్లచెట్లను తొలగించాలని పంచాయితీ కార్యదర్శిని ఆదేశించారు. గ్రామంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో టీడీపి మండల పార్టీ అధ్యక్షులు నంబుల వెంకటేశ్వర్లు, కన్వీనర్ పిచ్చాల శ్రీనివాసులు రెడ్డి, యడవల్లి శ్రీనివాసులురెడ్డి, పంచాయితీరాజ్ ఏఈ తిరుపాలయ్య తదితరులు ఉన్నారు.

# సీఎం ఆప్యాయ పలకరింపు



**మొదటి పేజీ తరువాయి** ఆ తరువాత ప్రభుత్వం మారడంతో బిల్లు పూర్తిస్థాయిలో తమకు రాలేదని వివరించారు. దీనిపై ఆయన స్పందిస్తూ రూ.65,150లు చెక్కును ఆ కుటుంబ సభ్యులకు అందించారు. అదే విధంగా అల్లుదాసు శ్రీను, రేణుక దంపతుల ఇంటికి కూడా ముఖ్యమంత్రి వెళ్లారు. తమకు సొంత ఇల్లు లేదని, స్థలం కూడా లేదని చెప్పారు. ప్రభుత్వమే తమను ఆదుకోవాలని అభ్యర్థించారు. తమ బిడ్డలు ఉన్నత చదువులు చదివేలా సహాయం చేయాలని కోరారు. దీనిపై ముఖ్యమంత్రి స్పందిస్తూ ఇలాంటి పరిస్థితిని ఎదుర్కొంటున్న వారికి ఇళ్లు నిర్మించడానికి అవసరమైన 200 ప్లాట్లు ఉండేలా స్థలం సేకరించాలని అధికారులను ఆదేశించారు.

# ఇది మంచి ప్రభుత్వం

## 100 రోజుల్లోనే పలు హామీల అమలు


## టిడిపి జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీ



ఒంగోలు, మేజర్‌న్యూస్: సంక్షోభం లోనూ సంక్షేమం అందించి, అభివృద్ధికి రెక్కలు తొడిగి, మొదటి 100 రోజుల్లోనే 'ఇది మంచి ప్రభుత్వం' అని ప్రజల చేత అనిపించుకుంటోంది కూటమి ప్రభుత్వం అని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు జిల్లా ప్రజా పరిషత్ వారి చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పింఛన్లు ఒకేసారి రూ.1000 పెంచి రూ.4 వేలు ఇవ్వడం ఒకటైతే, మొదటి నెల ఒక్కొక్కరికీ రూ.7000లు చొప్పున ఒకేరోజు 65.18 లక్షల మందికి ఇంటింటికీ వెళ్లి రూ.4,408 కోట్లు పంపిణీ చేయడం దేశంలోనే ఒక తిరుగులేని సంక్షేమ చరిత్ర అని నూకసాని పేర్కొన్నారు. రూ.1674.47 కోట్ల ధాన్యం కొనుగోలు బకాయిలను చెల్లించి అన్నదాతను కూటమి ప్రభుత్వం ఆదుకున్నారన్నారు. స్థానిక సంస్థలకు నిధులను అందించి పంచాయతీలకు ప్రాణం పోశామన్నారు. ఉద్యోగస్తులకు ఒకటవ తేదీన జీతాలు అందిస్తున్నామన్నారు. పేదల కోసం రాష్ట్ర వ్యాప్తంగా కేవలం 5 రూపాయలతోనే ఆకలి తీర్చే 175 అన్న క్యాంటీన్లను పునః ప్రారంభించడం జరిగిందన్నారు. టిడిపి జనసేన బిజెపిలది మంచి ప్రభుత్వమని, రాష్ట్రం ఎంత ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేస్తూ వస్తుందని అందుకు ఈ వంద రోజుల్లో అమలు చేసిన కార్యక్రమాలే నిదర్శనమని నూకసాని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఏర్పడి గడిచిన వంద రోజుల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు నెరవేర్చిన కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకు వెళుతున్నామన్నారు. నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు సుపరిపాలన అందించాలని దిశగా పనిచేస్తున్నాయన్నారు.







# రాష్ట్ర అభివృద్ధే కూటమి అజెండా

**మొదటి పేజీ తరువాయి** ఇస్తాం, గౌడలకు మద్యం షాపుల్లో 10 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని తెలిపారు. తద్వారా బలహీన వర్గాలు కూడా ఆర్థికంగా బలపడతాయి, మేము అనుకుంటే 2 లక్షల మందితో సభలు పెట్టొచ్చు కానీ గ్రామ స్థాయిలో అయితే నేరుగా మిమ్మల్ని కలవొచ్చని తెలిపారు. నేను వచ్చింది మిమ్మలన్ని చూడటానికి ఎటువంటి ఆర్భాటాలు, హంగులు లేకుండా వచ్చా, ఆర్భాటాలు చేస్తే ఏమీ రాదు. నేను చేసే పనులతో మీ జీవితాల్లో మార్పులు రావాలనేదే ఆలోచన, గాడి తప్పిన పాలన గాడిన పెడుతున్నాం, ప్రజలు నమ్మి 93 శాతం సీట్లు ఇచ్చి గెలిపించారు. ప్రజలు గెలవాలి, రాష్ట్రాన్ని నిలబెట్టాలి, మీ భవిష్యత్తు బాగుండాలని ఓట్లు వేశారు. గత పాలకుల విధానాలతో అప్పటికే రాష్ట్రం వెంటిలేటర్ పై ఉంది. మీరు 21 మంది ఎంపీలను ఇవ్వడంతో ఢిల్లీలో మన రాష్ట్ర పరపతి పెరిగింది. కేంద్రం కూడా సహకరిస్తోంది. మీరు చూపిన చొరవే రాష్ట్రాన్ని నిలబెడుతోంది అని తెలియజేశారు.

### ప్రభుత్వ ఆస్తులు, పరువును కాపాడుతున్నాం

'విచ్చలవిడితనంతో రూ.10 లక్షల కోట్ల అప్పులు చేశారు. ప్రభుత్వానికి కూడా పరువు, ఆస్తులు ఉంటాయి. వాటిని పోగొట్టుకోకూడదు, అందుకే ప్రభుత్వ ఆస్తులు, పరపతిని కాపాడుకుంటూ వస్తున్నామన్నారు. 7 ప్రధాన అంశాలపై శ్వేతపత్రం విడుదల చేసి వాస్తవాలు మీ కళ్లముందు ఉంచాం. శాఖలపై సమీక్షలు చేస్తుంటే ఆశ్చర్యం కలుగుతోంది. కేంద్రం నుంచి వచ్చిన నిధులు దారి మళ్లించారు. పంచాయతీలకు రూ.990 కోట్లు ఇవ్వలేదు. అన్ని రంగాలను నిర్వీర్యం చేశారు. కేంద్రం జల్ జీవన్ మిషన్ పథకం తీసుకొచ్చింది. ఆ పథకాన్ని కూడా గత ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. చాలా రాష్ట్రాలు రాష్ట్ర వాటా నిధులు ఖర్చు పెట్టి ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటు చేసుకున్నారు. కానీ మన రాష్ట్రంలో ఇచ్చిన నిధులు కూడా ఖర్చు చేయకుండా దారి మళ్లించారు. అందుకే మళ్లీ సమీక్షలు చేసి రూ.500 కోట్లు రాష్ట్రం వాటా విడుదల చేసి పనులు ప్రారంభించాలని నిర్ణయించామన్నారు. అన్ని వ్యవస్థలను నాశనం చేశారు, విధ్వంసం చేశారు. శ్రమించి రాష్ట్రాన్ని గాడిన పెడుతున్నాం.


### ప్రజలందరికి ఉచిత ఇసుక

'మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉద్యోగాల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చాం, ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇవ్వడమే లక్ష్యం అన్నారు. నాసిరకం మద్యంతో గత ఐదేళ్లు విచ్చలవిడిగా దోచేశారు. రూ.90 ఉండాల్సిన క్వార్టర్ ధరను రూ.149లకు అమ్మి దోచుకున్నారు. కేంద్రం కూడా మంచి కార్యక్రమాలు చేస్తోంది. వాటిని కూడా వినియోగించుకుందామన్నారు. పోలవరానికి రూ.12,500 కోట్లు, అమరావతికి రూ.15 వేల కోట్లు, 3 పారిశ్రామిక కారిడార్లకు రూ.5 వేల కోట్లు కేంద్రం ఇచ్చింది. 70 ఏళ్ల పైబడిన వారికి రూ.6 లక్షల దాకా ఆరోగ్య బీమా ఇచ్చింది.' అని సీఎం వివరించారు.




### మూడు నెలల్లోనే ఏమీ చేయలేదని మాటలు

ప్రజలు బుద్ధి చెప్పడంతో ఓడిపోయి ఇంట్లో కూర్చుని 3 నెలల్లోనే అది చేయలేదు, ఇది చేయలేదు అని మాట్లాడుతున్నారు. వారు 6 నెలలదాకా ఒక్కపనైనా చేశారా... ప్రతి మతస్తుడికి ఆ మతంపై విశ్వాసం ఉంటుంది. తిరుమల పవిత్రను గత పాలకులు దెబ్బతీశారు. లడ్డులో కల్తీ నెయ్యి వాడారు. రూ.320లకే నెయ్యి వస్తుందని కల్తీ నెయ్యితో దేవుడుకి నైవేద్యం పెట్టారు. ఇప్పుడు మేం తప్పు చేయలేదు, టెండర్లు పిలిచామని బుకాయిస్తున్నారు. కనీసం రూ.500లకు వచ్చే నెయ్యి రూ.320 లకే ఇస్తున్నారంటే ఆలోచించాలి కదా... ఈ విధంగా ప్రవర్తిస్తే భక్తుల మనోభావాలు దెబ్బతినవా.. వైసీపీ ప్రభుత్వంలో ప్రసాదం, దర్శనాలు, అన్నప్రసాదం ఏమీ బాగోలేవు. నేను సీఎం కాగానే టీటీడీలో కొత్త ఈఓను నియమించి ప్రక్షాళన చేపట్టాం, లడ్డులో నాణ్యత పెంచాం, కల్తీ నెయ్యి తెచ్చి తిరుమల పవిత్రను దెబ్బతీసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.



### బ్యారేజీని బోట్లతో దెబ్బతీయాలని చూశారు

'మూడు బోట్లను కృష్ణానదిలో వదిలి ప్రకాశం బ్యారేజీని దెబ్బతీయాలని చూశారు. ఆ పడవలు వేగంగా వచ్చి కౌంటర్ వెయిట్‌ను ఢీ కొట్టాయి. అదే గేట్లను ఢీకొట్టి ఉంటే పెద్ద ప్రమాదం ఏర్పడేది. సొంత బాబాయినే చంపి గుండెపోటు అని ప్రచారం చేశారు. తర్వాత నారాసుర రక్తచరిత్ర అని నాపై రాశారు. నేరాలు చేసి ఎదుటి వారిపై నెట్టడం అలవాటుగా మారింది. రాజకీయ ముసుగులో నేరాలు చేస్తున్నారు. ముంబయి నటిని సంబంధం లేని కేసుల్లో ఇరికించి ఇబ్బందులు పెట్టారు. చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటుంటే మళ్లీ విమర్శలు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ, సచివాలయాలు, వయోవృద్ధులు, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి, బాపట్ల పార్లమెంటు సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్, ఎమ్మెల్యేలు బి.ఎన్.విజయ్ కుమార్, ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ముత్తుముల అశోక్ రెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, ఎం.ఎం. కొండయ్య, దర్శి ఇన్‌చార్జ్ గొట్టిపాటి లక్ష్మి, లలిత్ సాగర్, గుంటూరు రేంజ్ ఐజి సర్వ శ్రేష్ఠ త్రిపాఠీ, కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, ఎస్పీ ఏ.ఆర్.దామోదర్, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ, మార్కాపురం సబ్ కలెక్టర్ బి.సహదిత్ వెంకట్ త్రివినాగ్, ఇతర అధికారులు, పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# సంక్షోభంలోనూ సంక్షేమం అందించిన ప్రభుత్వం



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వంద రోజుల్లోనే "ఇది మంచి ప్రభుత్వం" అని ప్రజల చేత అనిపించుకుంటుంది కూటమి ప్రభుత్వమేనని మాజీ మంత్రి,వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు అన్నారు. భట్టిప్రో లు మండలం వెల్లటూరు గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన బహిరంగ సభకు నియోజకవర్గ ప్రత్యేక అధికారి డి ఆర్ డి ఎ,పి డి,వై పి రెడ్డి అధ్యక్ష వహిం చారు. సభ కార్యక్రమానికి ముందుగా ఇంటింటికి వెళ్లి వంద రోజుల ప్రభుత్వం గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులు 100 రోజుల ప్రభుత్వం చాలా బాగుంది అన్నారు.ఇంకా గ్రామంలో ఉన్న చిన్న చిన్న సమస్యలు వివరించారు.త్వరలోనే అవన్నీ పూర్తి చేస్తామని నక్కా ఆనందబాబు హామీ ఇచ్చారు. సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆనందబాబు మాట్లాడుతూ ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని భట్టిప్రోలు మండలంలోని వెల్లటూరులో మొదలు పెట్టామన్నారు. చంద్రబాబు నాయుడు నాయకత్వాన్ని నమ్మి కూటమి ప్రభుత్వానికి 164 సీట్లు ఇచ్చి బ్రహ్మాండమైన మెజార్టీ ఇచ్చారు. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని జగన్మోహన్ రెడ్డి దుర్వినియోగం చేశాడు కాబట్టే ప్రతిపక్ష హోదా కూడా లేకుండా 11 సీట్లకే పరిమితం అయ్యాడు. అవినీతిచేసి,దోచుకోవడం తప్పితే గత ప్రభుత్వం చేసింది ఏమీ లేదు. ప్రజలకు మంచి చేయకపోతే ప్రజలు ఎలా బుద్ధి చెప్తారో జగన్మోహన్ రెడ్డిని చూసి నేర్చుకోవాలన్నారు.జగన్మోహన్ రెడ్డి పాలల్లో రాష్ట్రం 20 సంవత్సరాలు వెనక్కి పోయింది. రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడు. ఈ సభలో రేపల్లె ఆర్డీవో హేలా షారోన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా, వేమూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త పూసా రాజేష్, మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ వాకా శేషుబాబు,గ్రామ పార్టీ అధ్యక్షుడు మోటూరు పుణ్య శ్రీనివాసరావు,గ్రామ సర్పంచ్ బొజ్జ రవి,జడ్పిటిసి తిరువీధుల ఉదయ భాస్కరి,తహసిల్దారు మేకా శ్రీనివాసరావు,ఎంపీడీవో గుమ్మ చంద్రశేఖర్,ఈవో పి ఆర్ డి టి ఊహారా జి,ఏపీ ఎం గుడిమెట్ల శ్రీమన్నారాయణ,ఎంపిటీసీ వాకా వెంకటనారాయణ,పలు గ్రామాల కార్యదర్శులు,వివిధ శాఖల అధికారులు, మహిళలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన మాజీ రైల్వే బోర్డు మెంబర్ మొహసిన్ నియాజ్



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని సీనియర్ తెలుగు దేశం పార్టీ మైనార్టీ నాయకులు మరియు మాజీ రైల్వే బోర్డు మెంబర్ ఎస్. ఎస్. మొహసిన్ నియాజ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్.ఎస్. మొహసిన్ నియాజ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో మాట్లాడుతూ విజయవాడలోని వరద బాధితులకు తన మిత్రబృందంతో వర్షంలో తడుస్తూ నడుములోతు నీళ్లల్లో కూడా సహాయం చేయడం ప్రజలకు సేవ చేసామని సంతోషం నాకు కలిగిందని ఆయన చంద్రబాబు నాయుడుకి వివరించారు. బాపట్ల నుండి 500 మందికి నిత్యవసర సరుకులు మంచినీటి బాటిల్స్ అందించి, తుఫాను ప్రభావంతో బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. మొహసిన్ నియాజ్ మాట్లాడుతూ మా బాపట్ల నియో జకవర్గం లో వరద సహాయం పనుల్లో సంబంధించి అధికారులు, ఎమ్మెల్యేలు కష్టపడుతున్నారని ముఖ్య మంత్రికి తెలియజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎస్.ఎస్. మొహసిన్ నియాజ్ ని అభినందించారు.

## డ్రైనేజీ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే కొండయ్య



చీరాల, మేజర్‌న్యూస్: శుక్రవారం ఉదయం 10 గంటలకు చీరాల మున్సిపాలిటీ పరిధిలోని 31వ వార్డులో బిల్డింగ్ పీనలైజేషన్ స్కీం, ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీం కింద ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో చీరాల పురపాలక సంఘానికి షుమారు 65 లక్షలు మంజూరు చేయగా నేడు కారంచేడు రోడ్డులోని దండుబాట జంక్షన్ వద్ద ప్రధాన కాలువల యందు సిల్టును తొలగించు పనులు ప్రారంభోత్సవానికి హాజరైన విశిష్ట అతిథిగా శాసనసభ్యులు యంయం కొండయ్య మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు మున్సిపల్ కమిషనర్ చక్రవర్తి పాల్గొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు బొనిగల జైసన్ బాబు, శిఖాకొలి రామసుబ్బులు, కౌన్సిల ర్లు, కోఆప్షన్ సభ్యులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఉగ్రని కలిసిన ఎస్ఐ సుమన్




సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: స్థానిక పోలీసుస్టేషన్ యస్ఐగా బాధ్యతలు స్వీకరించిన ఆర్.సుమన్ శుక్రవారం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసిం హారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం రాత్రి కనిగిరి అమరావతి గ్రౌండ్స్ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను ఎస్ఐ కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అక్రమ వ్యాపారం అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రజలకు ఇబ్బందులు లేకుండా ప్రజల నుండి ఫిర్యాదులు రాకుండా విధులను నిర్వహించి మంచిపేరు తీసుకురావాలని ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి ఎస్ఐ సుమన్‌కు సూచించారు.

## చంద్రబాబును కలిసిన గొట్టిపాటి లక్ష్మి దంపతులు



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గంలోని ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను త్వరితగతిన పరిష్కరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును గొట్టిపాటి లక్ష్మి కోరారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి ప్రకాశం జిల్లా సంతనూతలపాడు నియోజకవర్గం, నాగులుప్పలపాడు మండలం, మద్దిరాలపాడు గ్రామా నికి శుక్రవారం వచ్చిన ప్రియతమ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడుని హెలిప్యాడ్ వద్ద దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీటిడిపి యువనాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చం ఇచ్చి సత్కరించారు. ఈ సందర్భంగా వంద రోజుల్లో 1000 మంచి పనులు చేసిన చంద్రబాబుని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వరద వంటి విపత్తులను దాటుకొని ప్రజల కోసం నిరంతరం పనిచేస్తూ వంద రోజుల్లో అనేక అద్భుతాలు చేపట్టి ప్రజా సంక్షేమ ప్రభుత్వంగా మన్ననలు పొందుతున్న చంద్రబాబు కి జేజేలు అంటూ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ కొనియాడారు. ఈ సందర్భంగా దర్శి నియోజకవర్గంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు త్వరితగతిన అమలైయేందుకు సహకరించాలని ముఖ్యమంత్రిని కోరారు. వెనుకబడిన దర్శి ప్రాంతంలో అనేక సమస్యలు తిష్ట వేశాయని మన కూటమి ప్రభుత్వంలో దర్శి ప్రాంతాన్ని అభివృద్ధిగా చేయాల్సిన బాధ్యత నేను తీసుకున్నానని డాక్టర్ లక్ష్మి బాబుకి వివరించారు. ఒకసారి దర్శి నియోజకవర్గంలో ముఖ్యమంత్రి బాబు పర్యటించాలని డాక్టర్ లక్ష్మి కోరారు వీటన్నింటిపై చంద్రబాబు సానుకూలంగా స్పందించి ప్రభుత్వ పథకాలను మనం ప్రభుత్వం చేసిన మంచి పనులను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని నిరంతరం ప్రజల్లో పనిచేయాలని అధికారులతో సమన్వయం చేసుకొని అభివృద్ధి సంక్షేమ ఫలాలు ప్రజలకు సక్రమంగా చేరేందుకు మీరు అక్కడ వారదులుగా పని చేయాలని చంద్రబాబు కోరారు.

## ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో వేగేశన



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గం పిట్టలవానిపాలెం మండలం గోకరాజు వారి పాలెంలో అధికారులతో కలిసి ఇది మంచి ప్రభుత్వం ప్రజా వేదికలో పాల్గొన్న బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు అనంతరం తానే స్వయంగా ప్రతి ఇంటికి వెళ్లి ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్ లను అంటించి కరపత్రాలను పంపిణీ చేసి ఈ వందరోజుల ప్రభుత్వం చేసిన మంచి పనులను వివరించారు. ఈ సందర్భంగా వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ 2024 జూన్ 12న నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి సెప్టెంబర్ 20వ తేదీకి 100 రోజులైంది. రాష్ట్ర ఖజానాను జగన్ రెడ్డి దివాళా తీయించినా 100 రోజుల్లోనే 100కు పైగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేశారు. మొదటి వంద రోజుల్లో జగన్ ప్రభుత్వం రూ.250 పెన్షన్ పెంచడం తప్ప మరే ఇతర హామీని అమలు చేయలేదు. మళ్లీ జగనే వచ్చి ఉంటే కరెంట్ ఛార్జీల బాదుడు, కరెంటు కోతలు పెరిగి ఉండేవి. ప్రజల ధన, మాన, ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ ఉండేది కాదు. పింఛన్ రూ. 3 వేలకే పరిమితమై ఉండేది. నేడు చంద్రన్న చల్లని పాలనలో ప్రజలు స్వేచ్ఛగా జీవించగలుగుతున్నారు అని అన్నారు. 100 రోజుల్లో సాధించిన ప్రముఖ విజయాలను ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ రవీందర్, జనసేన సమన్వయకర్త నామన శివన్నారాయణ, అధికారులు, గ్రామ ప్రజలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బడి పిల్లల ఆరోగ్యానికి బలవర్ధకమైన ఆహారం: కలెక్టర్




బాపట్ల, మేజర్‌న్యూస్: బడి పిల్లలకు పిండిపదార్థాలు, ప్రొటీన్లు, ఫైబర్, మినరల్స్‌తో కూడిన మంచి భోజనం పెట్టాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. మండల విద్యాశాఖ అధికారులతో శుక్రవారం వర్చువల్ గూగుల్ మీట్‌ని కలెక్టర్ నిర్వహించారు. బడి పిల్లల ఆరోగ్యానికి బలవర్ధకమైన ఆహారం ఇవ్వాలి. ప్రభుత్వ పాఠశాలలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు బడిలోనే భోజనం చేసేలా అధికారులు పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. మధ్యాహ్న భోజన పథకం నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. మెనూ పక్కాగా అమలు చేయాలని ఆయన తెలిపారు. భోజనం తయారీలో నాణ్యత పాటించాలన్నారు. మధ్యాహ్న భోజన సమయానికి పాఠశాలలను అధికారులు సందర్శించి పరిసరాల పరిశుభ్రతను పరిశీలించాలన్నారు. మధ్యాహ్న భోజనం విద్యార్థులకు అందుతుందా లేదా చూడాలన్నారు. మధ్యాహ్న భోజన పథకం నిర్వహణపై అభిప్రాయాలు, సూచనలను స్వీకరిస్తున్నామన్నారు. ప్రధానోపాధ్యాయులు, స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు అభిప్రాయాలను తెలియపరచాలన్నారు. మండలాల నుండి వచ్చే సూచనల మేరకు మార్పులు చేయడానికి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామన్నారు.సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణ, విద్యాశాఖ ఏఎస్ఓ సంజయ్‌కుమార్, మండలాలలో నుంచి ఎంఈవోలు పాల్గొన్నారు.

## బూచేపల్లికి జడ్పీటీసీ కస్తూరిరెడ్డి శుభాకాంక్షలు



కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా వైకాపా నూతన అధ్యక్షునిగా నియమితులైన దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డిని కనిగిరి జడ్పిటిసి సభ్యులు మడతల కస్తూరిరెడ్డి శుక్రవారం మర్యాద పూర్వ కంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. బూచేపల్లి శివప్ర సాద్ రెడ్డి సారధ్యంలో జిల్లాలో వైఎస్సార్ సిపి బలోపేతం కాగలదని ఆశాభావం వ్యక్తం చేశారు.

## దర్శి ఎమ్మెల్యే బూచేపల్లిని కలిసిన బత్తిన



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్ శుక్రవారం దర్శి శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డిని మర్యా దపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం, శాలువాతో ఘన ంగా సత్కరించారు. ఈ సందర్భంగా దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి అధికారం లేదని అధైర్య పడకండి సూపర్ సిక్స్ పథకాలతో మోసం చేసి ప్రజలను మభ్యపెట్టి అధికారం వచ్చినందుకు ప్రజలే బుద్ధి చెబుతారని ఆయన సందర్భంగా తెలిపారు.

# ఇది మంచి ప్రభుత్వం: ఎమ్మెల్యే ఇంటూరి



ఉలవపాడు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో 100 రోజుల పాలన పూర్తయిన సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని ఉలవపాడు మండలం కరేడు పంచాయతీలోని కొత్తపల్లెపాలెంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 100 రోజుల్లో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు.పెన్షన్ నాలుగు వేలు,డీఎస్సీ 16 వేలు పోస్టులు భర్తీ,అన్నా క్యాంటీన్లు ప్రారంభించి ఐదు రూపాయలకే భోజనం,ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు,త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్ల పథకాలు అమల్లోకి వస్తయన్నారు.నియోజకవర్గానికి సీసీ రోడ్ల నిర్మాణానికి 15 కోట్ల రూపాయలు నిధులు రాబోతున్నాయని తెలిపారు.విజయవాడకు వరదలు వస్తే,70 ఏళ్ల వయసులో చంద్రబాబు ఎంత కష్టపడ్డారో మనము ందరం చూసామని ఆయన ముందుచూపు,విజనరీ వల్లే బాధితులు త్వరగా కోలుకున్నారన్నారు. బిజెపి సహకారంతో త్వరలో అమరావతి,పోలవరం నిర్మాణాలు ప్రారంభిస్తారన్నారు.కొత్తపల్లెపాలెంలో ఇళ్ల స్థలాల సమస్య ఉందని త్వరలో భూమి కొనుగోలు చేసి స్థలాలు పంపిణీ చేస్తా మని రెవిన్యూ,విద్యుత్ సమస్యలు పరిష్కరిస్తామని, రామాయపట్నం పోర్టు,ఇండోసోల్ పరిశ్రమ పనులు పూర్తయ్యాక ఈ ప్రాంత వాసులకు 90శాతం భారీగా ఉద్యోగ,ఉపాధి అవకాశాలు లభించేలా చూసుకునే బాధ్యత నాపై ఉందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఏ నమ్మకంతో మీరు నాకు ఓట్లు వేసి గెలిపించారో,ఈ ఐదేళ్లు పరిపాలన చేసి ఆ నమ్మకాన్ని ఖచ్చితంగా నిలబెట్టు కుంటానన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వి.లావణ్య, వివిధ శాఖల అధికారులు, మండల టిడిపి అధ్యక్షుడు రాచగల్లు సుబ్బారావు, కరేడు గ్రామ టిడిపి అధ్యక్షుడు కన్నా ప్రసాద్, తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ జిల్లా కార్యవర్గ సభ్యులు సుంకర చెంచు రామి రెడ్డి, పోలుబోయిన శ్రీను, యానాది, కోటయ్య, ప్రసాదు, కొక్కిలిగడ్డ జయరాం, సంకే వెంకటేశ్వరరావు, గొల్లపోతు వెంకటేశ్వర్లు, నాగరాజు, సురేష్, అప్పాడి ప్రసాదు, సింగోతు రాములు, ఏడుకొండలు, వెయ్యాల మహేష్, పలు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# చెరగని ముద్ర వేసుకున్న ఇరిగినేని: ఎమ్మెల్యే ఉగ్ర





పామూరు, మేజర్‌న్యూస్: కనిగిరి మాజీ శాసనసభ్యులు దివంగత ఇరిగినేని తిరుపతి నాయుడు రాజకీయ నాయకుడు కాదని ప్రజానాయకుడిగా చెరగని ముద్ర వేసుకున్నారని టిడిపి కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్దన్ రావు అన్నారు. ఇరిగినేని తిరుపతి నాయుడు 86వ జయంతి వేడుకలు సందర్భంగా శుక్రవారం మండలంలోని మోపాడు గ్రామంలో ఇరిగినేని ఘాటుపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బొట్లగూడూరు గ్రామంలో నెలకొల్పబడిన ఇరిగినేని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఇరిగిన రవీంద్రబాబు, యారవ శ్రీనివాసులు,పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), పువ్వాడి రామారావు, అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, గుర్రం వెంకటేశ్వర్లు, మోరు బోయిన హుస్సేన్ రావు యాదవ్, దేవరపు మాల్యాద్రి, కోటపాటి నరసింహారావు, దారప నేని సుబ్బారావు, కోటపాటి రాజా, వింజం కొండయ్య, నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధికి రూ.30వేలు అందజేత



చీరాల, మేజర్‌న్యూస్: శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్యని ఇతరులను వైసీపీ ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసన తెలిపితే 11 మందిని అరెస్టు జరుగగా శుక్రవారం కోర్టు నందు వాయిదా ఉండగా హాజరైనా ఎమ్మెల్యేని సాదరంగా బార్ అసోసియేషన్ వారు ఆహ్వానించి సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సహాయ నిధికి బార్ అసోసియేషన్ రూ.30వేలు చెక్కు ఎమ్మెల్యేకి అందించటం జరిగింది. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలి మీరు శాసనసభ్యులు కావాలని చీరాల అభివృద్ధి శరవేగంగా జరుగుతుందని భావించామని తెలిపారు. ఎమ్మెల్యేని శాలువా కప్పి సన్మానించారు.

## దామచర్ల ఆంజనేయులు వర్ధంతిని

# జయప్రదం చేయాలి: దామచర్ల సత్య



టంగుటూరు, మేజర్‌న్యూస్: ఈనెల 22న మండలంలోని తూర్పు నాయుడుపాలెం గ్రామంలో గల జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల నందు మాజీ మంత్రి దివంగత దామచర్ల ఆంజనేయులు 17వ, వర్ధంతి కార్యక్రమా లను జయప్రదం చేయాలని తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి, దామచర్ల ఆంజనేయులు మనవడు దామచర్ల సత్య జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండలంలోని మల్లవరపాడు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్టీఆర్, మాజీ మంత్రి దామచర్ల ఆంజనేయులు విగ్రహాలను ఆవిష్కరణ జరుగునని తెలిపారు. మండలంలో పూర్తైనా పని అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడంతో పాటు, అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. దామచర్ల ఆంజనే యులు వర్ధంతి సందర్భంగా ఉచిత వైద్య శిబిరం తో పాటు, రక్తదాన శిబిరం ప్రారంభి ంచినట్లు తెలిపారు. నిరుద్యోగ యువతకి ఉద్యోగాలు కల్పించే విధంగా జాబ్ మేళా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం దామచర్ల ఆంజనేయులు సమస్మరణ సభ జరుగునని తెలిపారు. ఈ సమస్మరణ సభకు రాష్ట్ర మంత్రులు అనగాని సత్యప్రసాద్, బీసీ జనార్దన్ రెడ్డి, గొట్టిపాటి రవికుమార్, డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఒంగోలు శాసనసభ్యులు, దామచర్ల ఆంజనేయులు మనవడు దామచర్ల జనార్ధన్, ఒంగోలు పార్లమెంటు అధ్యక్షులు నూ క సాని బాలాజీ, ఉమ్మడి ప్రకాశం జిల్లా శాసనసభ్యులు, మాజీ శాసనసభ్యులు, సీనియర్ నాయకులు పాల్గొంటారని తెలిపారు. దామచర్ల ఆంజనేయులు వర్ధంతి కార్యక్రమానికి కొండపి నియోజకవర్గంతో పాటు, జిల్లాలోని దామచర్ల అభిమానులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని దామచర్ల సత్య తెలిపారు.

# నీటి సమస్యను పరిష్కరిస్తాం: మున్సిపల్ ఛైర్మన్ గఫార్



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలో నెలకొన్న నీటి సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని కనిగిరి మున్సిపల్ ఛైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. పట్టణంలోని 14 వ వార్డు రజక వీధిలో శుక్రవారం మున్సిపల్ ఛైర్మన్ పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు నీటి సమస్యను మున్సిపల్ ఛైర్మన్ దృష్టికి తెచ్చారు. స్పందించిన మున్సిపల్ ఛైర్మన్ ఏఈ కోటేశ్వరావును పిలిచి, దెబ్బతిన్న పైప్ లైన్ల స్థానంలో నూతన పైప్ లైన్లను ఏర్పాటు చేసి కుళాయిల ద్వారా రజక వీధికి నీటి సరఫరాను కొనసాగించాలని ఆదేశించారు. ఎక్కడెక్కడ పైప్ లైన్లు అవసరం అవుతాయో మున్సిపల్ ఏఈతో కలిసి ఆయన పరిశీలించారు. పట్టణంలో ప్రజలు ట్యాంకర్లపై ఎక్కువగా ఆధారపడకుండా సాధ్యమైనంతవరకు పైప్ లైన్‌ల ద్వారా నీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ ఛైర్మన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ దేవకి సత్యవతి, ఏఈ కోటేశ్వరరావు, వర్క్ ఇన్స్పెక్టర్ షరీఫుద్దీన్, కాంట్రాక్టర్ మన్సూర్, స్థానిక నాయకులు కోమటికుంట్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల ఆకలి తీరుస్తున్న అన్నా క్యాంటీన్లు



పామూరు, మేజర్‌న్యూస్: నిరుపేదల ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్లలో లక్షలాది మందికి ఆకలి తీరుస్తున్న ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం అని టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్దన్ రావు అన్నారు. వంద రోజు ల్లోనే ఇది మంచి ప్రభుత్వం కార్యక్ర మంలో భాగంగా శుక్రవారం మండలం లోని బొట్లగూడూరు గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రభు త్వ అందిస్తున్న పథకాలకు సంబంధించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కోట పాటి జనార్దన్ రావు మాట్లాడుతూ ఇంటి వద్దనే అవ్వ తాతలకు రూ.4వేలు, దివ్యాంగులకు రూ.6వేలు అంది ంచడం జరుగుతుందన్నారు. ప్రజల అవసరాలకు అను గుణంగా కూటమి ప్రభుత్వం పనిచే స్తుందన్నారు. ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర కార్యదర్శి అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, టిడిపి యువ నాయకులు యారవ శ్రీనివాసులు, కోటపాటి నరసింహారావు, కోట చిన్న వెంకటేశ్వర్లు, కోటపాటి రాజా, తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే ఉపేక్షించేది లేదు: ఎస్పీ తుషార్ డూడి




బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లాలో శాంతి భద్రతలను పరిరక్షించేందుకు జిల్లా పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తోంది. అందులో భాగంగా జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాలతో గురువారం రాత్రి జిల్లా పోలీస్ అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కఠిన చర్యలు తీసుకున్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం చట్ట విరుద్ధమని, ఇటువంటి కార్యకలాపాలు ప్రజలకు అసౌకర్యం కలిగించడంతో పాటు, శాంతిభద్రతలకు భంగం కలిగించే అవకాశం ఉందన్నారు. అందువల్ల జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి జిల్లాలో బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తున్న వారిని అదుపులోకి తీసుకొని వారిపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. గత రాత్రి నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ లో మొత్తం 81 మందిపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. వీరిని సంబంధిత న్యాయస్థానం ఎదుట హాజరుపరిచి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇకపై కూడా ఈ విధానాన్ని కఠినంగా అమలు చేస్తామన్నారు. జిల్లాలో ఎక్కడైనా ఎవరైనా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. దాబాలు, ఫ్యామిలీ రెస్టారెంట్లు, హోటల్లు ఇతర అనుమతి లేని ప్రదేశాలలో మద్యం సేవిస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయన్నారు. వాటి నిర్వాహకులపై కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. జిల్లా పోలీస్ అధికారులు సిబ్బంది వారి పరిధిలోనే బహిరంగ ప్రదేశాల పై నిఘా ఉంచాల న్నారు. ఆ ప్రదేశాలలో గస్తీ/పెట్రోలింగ్ ముమ్మరంగా నిర్వహిస్తూ ఉండాలన్నారు. విజిబుల్ పోలింగ్, పల్లెనిద్ర కార్యక్రమాలు నిర్వహించే సమయాలలో ప్రజలతో మమేకమై ఆ పరిధిలో జరిగే అసాంఘిక కార్యకలాపాల గురించిన సమాచారం తెలుసుకోవాలన్నారు. తద్వారా ఆ ప్రదేశాల పై నిఘా ఉంచి అసాంఘిక కార్యకలాపాలను కట్టడి చేయవచ్చున న్నారు. జిల్లా ప్రజలు కూడా పోలీస్ శాఖకు సహకరించాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు గురించిన సమాచారం తెలిసిన యెడల దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ కు, (లేదా) డయల్ 100, 112 నెంబర్లకు కాల్ చేసి సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఎస్పీ తెలిపారు.

## దొనకొండ మండలంలో

# గొట్టిపాటి లక్ష్మి పర్యటన

దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని మంగినపూడి గ్రామంలో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇది మంచి ప్రభుత్వ 100 రోజుల పరిపాలన కార్యక్రమంలో దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పాల్గొంటారు. ఇది మంచి ప్రభుత్వం అనే పేరుతో 2వ రోజు ప్రచారాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వాలు ఉన్నాయి. ప్రజల కోసమే పని చేస్తున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సుపరిపాలన (గుడ్‌గవర్నెన్స్) ఇస్తున్నాయి. రెండు ప్రభుత్వాలు చేసిన మంచి పనులు ప్రజలకు చెప్పాలి. అందుకోసమే ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నాం. అందరం కలిసి దీన్ని ముందుకు తీసుకువెళదామని గొట్టిపాటి లక్ష్మి కోరారు.

## ఇచ్చిన హామీ మేర సీపీఎస్‌ను రద్దు చేయండి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానమైన సిపిఎస్ ను రద్దు చేయండి అని శాసనసభ్యులు నక్కా ఆనంద బాబు గారిని ఆంధ్రప్రదేశ్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ అసోసియేషన్ వెల్లటూరులో కలిసి వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా మురళీ మోహన్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో సి పి యస్ ను వారంలో రద్దు చేస్తానని చెప్పి హామీ నిలబెట్టుకోవాలి అని అడిగితే ఉద్యమంకు పిలుపు నిచ్చిన సమయంలో ప్రజాస్వామ్య హక్కులను కాలరా స్తూ సి పి యస్ ఉద్యోగులపై పెట్టిన కేసులను ఎత్తివే యాలని జిల్లా అధ్యక్షుడు గుర్రం మురళీమోహన్, తది తరులు వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ సం దర్భంగా ఎం ఎల్ ఏ ఆనంద బాబు మాట్లాడుతూ "మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డు,అసెంబ్లీలో రద్దు చేస్తామని ప్రకటించడం జరిగిందని త్వరలోనే అక్రమంగా పెట్టిన కేసులు అన్నిటిని కూడా రద్దు చేస్తామని తెలియజేశారు".ఈ కార్యక్రమంలో పి శివరామ కృష్ణ,జి గోకర్ణ ప్రసాద్,తదితరులు ఉన్నారు.

## ర్యాగింగ్ కమిటీ సభ్యునిగా సాంబయ్య



కర్లపాలెం, మేజర్‌న్యూస్: బాపట్ల వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల యాంటీ ర్యాగింగ్ కమిటీ సభ్యునిగా 2024-25 సంవత్సరానికి ఆదర్శ ఎడ్యు కేషన్ సొసైటీ కార్యదర్శి ,పెద గొల్లపాలెం గ్రామ మాజీ సర్పంచ్ బొమ్మనబోయిన సాంబయ్యను అసోసియేట్ డీన్ డాక్టర్ డి.డి స్మిత్ నియమించినట్లు తెలిపారు. యాంటీ ర్యాగింగ్ కమిటీ సభ్యునిగా ఎన్నికైన సంబయ్యను అభినందించిన వారిలో ఎల్ ఐ సి ఏజెంట్స్ యూనియన్ ప్రెసిడెంట్ జయం వరబాబు ,కొల్లా శ్రీనివాసరా వు,పెదగొల్లపాలెం గ్రామ సర్పంచ్ యల్లవుల నాని,పమి డి భాస్కరరావు ,డాక్టర్ పేరలి బాలకృష్ణమూర్తి ,తిమ్మ రాజు వెంకట సుబ్బారావు, యల్ ఐ సి మేనేజర్ జి.గోపా లరావు ,డవలప్మెంట్ అధికారి శాస్త్రి ,సోమరౌతు శ్రీని వాసరావు తదితరులు ఉన్నారు.

## ఆర్టీసీ కార్మికులు స్వచ్ఛత హిత కార్యక్రమం



రేపల్లే, మేజర్‌న్యూస్: స్వచ్ఛత హి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆర్టీసీ కార్మికులు వీక్లీ ఆఫ్ లో భాగంగా రేపల్లె ఆర్టిసి డిపోలోని కార్మికులు, సిబ్బంది పరిసరాల పరిశుభ్రత , క్లీన్అండ్ గ్రీన్ కార్యక్రమాల్లో పాల్గొని పరిసర ప్రాంతాలలో ఉన్న చెత్త చెదారాన్ని చీపురులతో ఊడ్చి పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.టి.సి.సిబ్బంది కెవి రావు, బషీర్, శేఖర్, చిట్టిబాబు, సయ్యద్ బాజీ, బి ఎస్ నారాయణ, శ్రీనివాస రావు, వెంకటేశ్వర్లు డి మురళి, ఏ సార్ లక్ష్మి, బి.శివమ్మ, సిహెచ్ విజయలక్ష్మి,, పివి రమణ, డి నాగరాజు, రాజబాబు. పాల్గొన్నారు.

## రేపల్లె మున్సిపాలిటీ శానిటరీ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆకురాతి



రేపల్లే, మేజర్‌న్యూస్: రేపల్లె మున్సిపాలిటీ శానిటరీ ఇన్స్పెక్టర్‌గా ఆకురాతి రామ చంద్రరావు శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. తెనాలి మున్సి పాలిటీ నుండి బదిలీపై రేపల్లె మున్సిపాలిటీకి వచ్చారు. మున్సిపల్ కమిషనర్ సాం బశివరావును కలసి శానిటరీ ఇన్స్పెక్టర్ రామచంద్రరావు బాధ్యతలు స్వీకరించారు.

# 100 రోజుల పాలనలో 100 సంక్షేమ కార్యక్రమాలు



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: రాజు బాగుంటేనే రాజ్యాలు బాగా సంక్షేమంలో ముందుంటాయని టిడిపి నాయకులు జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య చెప్పారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం శుక్రవారం బావజీ పాలెం, సచివాలయ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య పాల్గొని ప్రసంగిస్తూ కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 100 రోజుల పాలనలో వంద అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేసి చూపించారన్నారు. గత జగన్ ప్రభుత్వంలో ఉద్యోగస్తులతోపాట అన్ని వ్యవస్థలు సర్వనశనం అయ్యాయని ఆరోపించారు. గత ప్రభుత్వంలో సంక్షేమాలే తప్ప రాష్ట్ర అభివృద్ధి శూన్యమని అన్నారు. మళ్లీ జగన్ వచ్చి ఉంటే కరెంటు చార్జీలు బాదుడు కరెంటు కోతలు పెరిగి ఉండేవని పింఛన్ మూడు వేలకే పరిమితమై ఉండేవి నేడు చంద్రన్న చల్లని పాలనలో ప్రజలు స్వేచ్ఛగా జీవించగలుగుతున్నారని చెప్పారు. పేదవారికి ఆకలి తీర్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రవ్యాప ఇప్పటికే వంద కు పైగా అన్నా క్యాంటీన్లో ఏర్పాటు చేసి పేదల పెన్నిది అయ్యాడని హామీల మేరకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసి ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి సురేష్ ,స్థానిక సర్పంచ్ నజీర్ అహ్మద్, టిడిపి నాయకులు జిలాని, రబ్బాని, మాణిక్యరావు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఆము దాలపల్లి గ్రామంలోని సచివా లయ కార్యాలయంలోఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం ఎంపీడీవో నారా నాగలక్ష్మి అధ్యక్షతన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నర్రా వెంకమ్మ, కార్యదర్శి స్రవంతి, టిడిపి నాయకులు కార్యకర్తలు సచివాల సిబ్బంది పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్లను అతికించారు.

# ఇంటింటికి 100రోజుల మన మంచి ప్రభుత్వం ఉద్దేశం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఆం ధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మొదటి 100 రోజు ల పాలన గురించి ప్రజలకు సంక్షోభం లోనూ సంక్షేమం అందించి, అభివృద్ధికి రెక్కలు తొడిగి, ఇది మంచి ప్రభుత్వం ఎందుకంటే అనే నినాదంతో నేరుగా ప్రజ ల వద్దకే వారి గృహాల వద్దకే వెళ్లి అందించిన సంక్షేమ పథకాల గురించి వివరించడం జరుగుతుంది, అందులో భాగంగా బాపట్ల జిల్లా కలెక్టర్, జిల్లా మ్యాజిస్ట్రేట్ జె. వెంకట మురళి ఆదేశాలతో, బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు దిశా నిర్దేశంతో, బాపట్ల పురపాలక సంఘ కమీషనర్ వి నిర్మల్ కుమార్ ఆధ్వర్యంలో బాపట్ల పురపా లక సంఘ 1వ సచివాలయ పరిధిలోని బేతని కాలనీ, రామ కృష్ణాపురం నందు జరిగింది. సదరు కార్యక్రమమునకు సంబంధించి బాపట్ల పురపాలక సంఘమునకు ప్రత్యేక అధికారిగా నియమించబడిన జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ శివ లీల హాజరై సంబంధించి ప్రజలకు అవగాహన కల్పించి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల కరపత్రములను ప్రజలకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమం నందు బాపట్ల పురపాలక సంఘ మేనేజర్ లక్ష్మయ్య, 1వ సచివా లయ సిబ్బంది, పురపాలక సంఘ సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక వికాసాన్ని పెంపొందిస్తాయి



టంగుటూరు, మేజర్‌న్యూస్: క్రీడలు మానసిక వికాసాన్ని పెంపొందిస్తాయని టంగుటూరు మాజీ సర్పంచ్ బెల్లం జయంత్ బాబు పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద శుక్రవారం మండల స్థాయి టోర్నమెంట్ క్రీడలను మాజీ సర్పంచ్ బెల్లం జయంతి బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు, క్రీడలు కూడా అవసరమని తెలిపారు. క్రీడల ద్వారా మానసిక వికాసంతో పాటు, శారీరిక దారుఢ్యాన్ని పెంపొందించుకోవచ్చు అని తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు సెల్ ఫోన్లు చూసుకుని తమ సమయాన్ని వృధా చేసి కావటమే కాకుండా విద్యార్థిని విద్యార్థుల భవిష్యత్తు పక్కదారి పట్టే అవకాశం ఉందని తెలిపారు. ప్రతి విద్యార్థిని విద్యార్థులు ఇష్టపడి కష్టపడి చదివిపాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొని రావాలని జయంతి బాబు విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మద్దిరాల మమత, మండల టిడిపి అధ్యక్షులు కామని విజయ కుమార్, బెజవాడ వెంకటేశ్వర్లు, మక్కెన కోటేశ్వరరావు, ఎంఈఓలు చెంచు పున్నయ్య, బాలాజీ, ప్రధానోపాధ్యాయురాలుటి, తులసి ప్రభ, మండల కోఆర్డినేటర్ ఎన్.అరుణ, కొండేపి నియోజకవర్గ స్కూల్ గేమ్ ఫెడరేషన్ కోఆర్డినేటర్, అశోక్ బాబు, పీడీలు మోహన్, వెంకట్రావు, ఉష, కౌసల్య, విజయలక్ష్మి, ఎం.వెంకట్రావు, చిరంజీవి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలు




ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన ముండ్లమూరు ఆదర్శ పాఠశాలలో కిమ్స్ హాస్పిటల్ సౌజన్యంతో విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్యశిభిరంలో జనరల్ సర్జన్ రామాంజనేయులు కంటి పరీక్షలు నిర్వహించగా డాక్టర్ రాణి వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముండ్లమూరు మండల విద్యా శాఖ అధికారి కె.వెంకటేశ్వర్లు, దర్శి సబ్ ఇన్స్పెక్టర్ ఎం.మురళి అతిధులుగా హాజరై వైద్య శిభిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కిమ్స్ ఆధ్వర్యంలో ఇటువంటి కార్యక్రమాలు చేపట్టటం సంతోషంగా ఉందని వారు అన్నారు. చదువుకొనే విద్యార్థులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, సరైన పోష్టికాహారం తీసుకోవాలని వారు తెలిపారు. ఆకుకూరలు, పండ్లు ఎక్కువగా తీసుకోవాలని, మన ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని వర్షాభావ పరిస్థితులు వలన ఇంటి పరిసరాలలో నీరు నిల్వవుండకుండా చూసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ వైద్య సిబ్బందితో పాటు దర్శి ఏరియా ప్రోగ్రాం కోఆర్డినేటర్ జి.గురవయ్య, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ కె.పూర్ణచంద్ర రావు, సిబ్బంది ఆర్ మహేష్, పి.రోజా, కె.వసంత, స్కూల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## తర్లుపాడులో 'ఇది మంచి ప్రభుత్వం'

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన తర్లుపాడు గ్రామంలో గల రజక బజార్‌లో ఎంపీడీఓ ఎస్.నరసింహులు, తర్లుపాడు మండల స్పెషల్ ఆఫీసర్ వెలుగొండ ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.పురాతన రెడ్డి ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమం నిర్వహించారు. 100రోజులు పూర్తి చేసుకున్న కూటమి ప్రభుత్వం నిరుద్యోగ యువతకు అండగా మెగా డిఎస్సి భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని, పెన్షన్ ఒకేసారి వేయి రూపాయలు పెంచి మొదటి నెలలో 7000రూపాయలు పెన్షన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ బురి వెంకటేశ్వర్లు, హౌసింగ్ ఎఈ నిర్మల్ బాబు,ఈపిఓఆర్డీ బాలకృష్ణ, పంచాయితీ కార్యదర్శి అచ్యుతరావు, వెల్ఫేర్ శ్రీధర్ రెడ్డి, ఎఎన్ఎం రాధా, మహిళ పోలీస్ మౌనిక, డిజిటల్ అసిస్టెంట్ రమణ రెడ్డి, సర్వేయర్ వెంకటరెడ్డి, బాషా తదితరులు పాల్గొన్నారు.

## చిన్న గుడిపాడులో 'ఇది మంచి ప్రభుత్వం'




పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని చిన్న గుడిపాడు గ్రామపంచాయతీ పరిధిలో కిన్నెర శాంతి కూటమి గ్రామ నాయకులు ఆధ్వర్యంలో మన మంచి ప్రభుత్వం అనే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం నందు డిప్యూటీ తాసిల్దారు సాలమ్మ, పంచాయతీ కార్యదర్శి వి.రాణి, విఆర్వో, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది. ఇందులో భాగం గా ఇంటింటికి పాంప్లెట్స్ అందించి, స్టిక్కర్స్ అంటించడం జరిగి ంది. గ్రామ ప్రజలకి మన మంచి ప్రభుత్వం అనే వం దరోజుల కార్యక్రమం గురించి ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమ ంలో తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు దొడ్డ శేషాద్రి, దొడ్డ రాజా బాబు, గుండపు లేని వెంకటరత్నం, కాకర్ల ధర్మారావు, కూటమి నాయకులు పాల్గొనడం జరిగింది.

## ఈ క్రాప్ రైతులు నమోదు చేసుకోవాలి



రేపల్లే, మేజర్‌న్యూస్: రైతు సేవా కేంద్రాల్లో ఈనెల 23వ తేదీ లోపు రైతులు పంట నమోదు చేసుకోవాలని రేపల్లె సబ్ డివిజన్ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు ఆర్ విజయబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఈ పంట నమోదుకు సంబంధించి ఈనెల 23వ తేదీ లోపు రైతులు తమ యొక్క పంట నమోదు వివరాలను రైతు సేవా కేంద్రాల్లో ఉండే విలేజ్ అగ్రికల్చరల్ అసిస్టెంట్ల కు వివరాలు ఇచ్చి పంట నమోదు చేసుకోవాలని, 23వ తేదీ పంట నమోదుకు ఆఖరి తేదీ అని ఆయన తెలిపారు. కావున రైతు లు వెంటనే పంటను నమోదు చేసుకో వాలని ఈ అవకాశాన్ని రైతులు సద్విని యోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్లు



మార్టూరు, మేజర్‌న్యూస్: దీపావళి నుంచి మహిళలకు ఉచిత సిలిండర్ల గ్యాస్ పథకాన్ని దీపావళి రోజు ప్రారంభిం చునున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బిజెపి మహిళా అధ్యక్షురాలు పురందేశ్వరి ప్రకటించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఎన్డీఏ కూటమి ప్రభు త్వం హామీలు అమలకు ప్రభు త్వం కట్టుబడి పని చేస్తుందన్నారనీ బాపట్ల పార్లమెంటు నియోజకవర్గం అధక్షులు నలమాల తిరుపతిరావు తెలియజేశారు.

# కూటమి వందరోజుల పాలనపై సంబరాలు




పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పెద్ద దోర్నాల గ్రామపంచాయతీ కార్యాలయంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం. వందరోజుల పాలన అత్యద్భుతం ప్రజల్లో అభద్రతాభావం తొలగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రజా ప్రభుత్వ పాలన ఎంతో అభివృద్ధి దిశగా ఎన్నో అడుగులు వేసింది. వందరోజుల పాలన అత్యద్భుతమని ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జి గూడూరు ఎరిక్షన్‌బాబు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు శుక్రవారం నుంచి వారం రోజులపాటు కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమం, అభివృద్ధిపై ప్రజలకు వివరించారు. రాబోయే రోజుల్లో చేపట్టబోయే కార్యక్రమాలపై ప్రజలకు వివరించడం జరుగుతుందన్నారు. ఎరిక్షన్ బాబు స్పష్టం చేసారు. శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగిన 'ఇది మంచి ప్రభుత్వం' పేరుతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.నియోజకవర్గ ఇన్చార్జ్ గూడూరు ఎరిక్షన్ బాబు. మాట్లాడుతూ, ఐదేళ్లు రాజకీయ అక్కసు ప్రదర్శించి రాక్షసానందం పొందిన నిరంకుశత్వం బద్దలై ప్రజల ఆకాంక్షల నుంచి ఉదయించిన కూటమి ప్రభుత్వానికి వంద రోజులు పూర్తయిందన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ జగన్నాథ రావు, ఎండిఓ ఎం.నాసర్ రెడ్డి, ఎమ్మార్వో కిన్నెర శాంతి, మండల అధ్యక్షురాలు గుమ్మ పద్మజ, మేజర్ పంచాయతీ సర్పంచ్ చిత్తూరి హారిక, పంచాయతీ సెక్రటరీ మోహన్ రావు, కూటమి నాయకులు తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ ఏరువా, మల్లికార్జునరెడ్డి, సీనియర్ నాయకులు బట్టు సుధాకర్ రెడ్డి, బిజెపి ఇంచార్జ్ ఎనుముల నాగేశ్వరరావు, దోర్నాల మండల కన్వీనర్ బిజెపి మండల కన్వీనర్ సురవరం గడ్డి వీరారెడ్డి, పెద్దారవీడు బిజెపి మండల కన్వీనర్ బొచ్చు కోటిరెడ్డి, తంగిరాల అశోక్‌రెడ్డి, తంగిరాల సీతారెడ్డి, జనసేన అధ్యక్షులు కేతి వెంకట మురళి, దొడ్డ శేషాద్రి, ఈదర మల్లయ్య, చంటి, కర్రేవుల రాజేంద్ర, గాలి తాతిరెడ్డి, షేక్ మంజూరు, డీకే రఫీ, పటాన్ ఖాన్, షేక్ బాషా, తంగిరాల చెన్నారెడ్డి, బోల్ల బాలకృష్ణారెడ్డి, అధికారులు, అంగన్వాడీలు, ఆశావర్కర్స్, సచివాలయం సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## సకాలంలో టీకాలు వేయాలి




అద్దంకి మేజర్ న్యూస్: జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ పశువులు, మేకలు, గొర్రెలకు కాలానుగుణంగా సంక్రమించే వ్యాధుల నుంచి రక్షణ పొందేందుకు సకాలంలో టీకాలు వేయాలని,వాటి ఆన్లైన్ నమోదు వేగవంతం చేయాలని జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ బి.వేణుగోపాల్ అన్నారు. జిల్లా అధికారిగా బాధ్యతలు స్వీకరించిన ఆయన తొలిసారి అద్దంకిలో పర్యటించారు. పశుపోషకులు శిక్షణా కేంద్రం వద్ద శుక్రవారం జరిగిన సమావేశానికి సహాయ సంచాలకులు డాక్టర్ ఎం.మోహనరావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా పశువైద్యాధికారి మాట్లాడుతూ జిల్లాలో గాలికుంటు టీకాలు, బ్రూసెల్లోసిస్ టీకాలు వేయడం 90 శాతం పూర్తిఅయిందన్నారు. గొర్రెలు, మేకల్లో సంభవించే నాచు జబ్బుకు టీకాలు నూరుశాతం వేసినట్లు చెప్పారు. అక్టోబర్ 10వ తేదీ నుంచి గొర్రెల్లో నట్టలనివారణ మందులు ఇవ్వనున్నట్లు చెప్పారు. టీకాలు వేసిన వాటిని ఆన్లైన్ నమోదు చేయాల్సిన బాధ్యత కార్యాలయాల్లో పని చేసే సిబ్బందిపై ఉంటుందన్నారు. రానున్న సమావేశం నాటికి దస్త్రాలు, క్షేత్రస్థాయి సమాచారం పక్కాగా ఉంచాలని సూచించారు. జిల్లాలో గోకులం షెడ్లకు 1550 దరఖాస్తులు రాగా 775 మాత్రమే మంజూరు అయ్యాయన్నారు. పశువులు/మేకల సంఖ్య ఆధారంగా రాయితీలు అందించనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో కొరిశపాడు, మేదరమెట్ల, బొమ్మనంపాడు, పశువైద్యాధికారులు బి.వెంకట్రావు, సైదయ్య, అశోక్ పాల్గొన్నారు.

## పేదల అభివృద్ధే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యం

**- యువ నాయకులు ఐ.శ్రీనివాస్‌రెడ్డి -**



తాళ్లూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో పేదలకు సంక్షేమాన్ని అందించే మంచి ప్రభుత్వ పాలన కొనసాగుతుందని, బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యమని మండల టీడీపీ.యువ నాయకులు ఐ.శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పేదలకు గత వైసీపీ ప్రభుత్వం అందించే సామాజిక పింఛన్లను రూ.3వేలు నుంచి ఒకేసారి రూ.4వేలకు పెంచి అత్యంత సాహోపేతమైన నిర్ణయం తీసుకున్నారనీ అన్నారు. ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేసి ప్రజల ఆస్తులకు ముఖ్యమంత్రి చంద్రబాబు భద్రత కల్పించారని, ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెల 1న జీతాలు చెల్లింపు కార్యక్రమం చేపట్టారు. విజయవాడలో వరద బాధితులను కంటికి రెప్పలా 10 రోజుల పాటు బస్సులో ఉండి ఓ తండ్రిలా ప్రజల్ని ఆదుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. సచివాలయ సిబ్బంది సర్వేయర్ మల్లిఖార్జున పాల్గొన్నారు.

## 59 వేలు పలికిన గణేశుని లడ్డు



అద్దంకి మేజర్‌న్యూస్: పట్టణంలోని భాగ్యనగర్‌లో వినాయకుడి పందిరి వద్ద 9వ వార్షికోత్సవంలో గణనాథుని లడ్డు ప్రసాదానికి గురువారం వేలంపాట నిర్వహించారు. ఈ పాటలో కుందుర్తి సుష్మా కౌశిక్ కళ్యాణ్ రామ్‌లు లడ్డు ప్రసాదాన్ని అత్యధికంగా 59 వేలకి పాట పాడారు. అదేవిధంగా 2 వ లడ్డు ప్రసాదాన్ని గూడా లక్ష్మి రెడ్డి 25 వేల రూపాయలకి వేలం పాడారు.

## కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి గొట్టిపాటి



సంతమాగులూరు మేజర్ న్యూస్: మండలంలోని మిన్నే కళ్ళు గ్రామానికి చెందిన మాజీ డీలర్ కంకి పెద్ద కోటేశ్వరరావు ఇటీవల మృతిచెందగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ శుక్రవారం ఆయన ఇంటికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట బాపట్ల పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి తేలప్రోలు రమేష్ బాబు సంతమాగులూరు మాజీ ఎంపీపీ అట్ల చిన్న వెంకటరెడ్డి గొట్టిపాటి చౌదరి బాబు వసంత వేణుబాబు తదితరులు పాల్గొన్నారు

## కూటమి 100 రోజుల పాలనపై ఇంటింటి ప్రచారం



అద్దంకి మేజర్‌న్యూస్: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తయిన సందర్భంగా ఇప్పటివరకు జరిగిన అభివృద్ధి అందించిన సంక్షేమం గురించి శుక్రవారం ఇంటింటి ప్రచారం చేపట్టారు. పురపాలక సంఘ పరిధిలోని నాలుగో వార్డ్ లో కౌన్సిలర్ మాగులూరి తిరుపతమ్మ గోపాల కృష్ణ, సచివాలయ సిబ్బంది ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల కరపత్రాన్ని అందించారు. సామాజిక పింఛన్ల పెంపు, అన్నా క్యాంటీన్ల పునః ప్రారంభం, మెగా డీఎస్సీ, ల్యాండ్ టైటిలింగ్ రద్దు వంటి విషయాలను ప్రజలకు వివరించారు. అదేవిధంగా 15వ వార్డులో సచివాలయ సిబ్బందితో కలిసి నాయకులు చుండూరి మురళి సుధాకర్ ఇంటింటి ప్రచారంలో పాల్గొని కూటమి100 రోజుల పాలనపై ప్రజలకు వివరించారు.

## జడ్పీ పాఠశాలకు మైక్ సెట్ వితరణ



అద్దంకి మేజర్ న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి ఆధ్వర్యంలో, రొటేరియన్, సృజన అధ్యక్షులు గాడేపల్లి దివాకరదత్తు పుట్టినరోజు సందర్భంగా వారి సౌజన్యంతో అద్దంకి మండలం ధర్మవరం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మైక్ సెట్ శుక్రవారం అందచేశారు. ప్రధానోపాధ్యాయులు ఊటుకూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ రోటరీ సంస్థ తమ పాఠశాలకు ఎపుడు ఏది అవసరమైతే అది సమకూరుస్తున్నారని, అందుకు రోటరీకి కృతజ్ఞతలు తెలిపారు.రోటరీ అధ్యక్షులు వీరయ్య మాట్లాడుతూ పుట్టినరోజు సందర్భంగా మైక్ సెట్ డొనేట్ చేసిన దివాకరదత్తు కు శుభాకాంక్షలు తెలిపారు. దేవపాలన మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండి మంచి నడవడికతో బాగా చదువుకుని తల్లితండ్రులకు, గురువులకు మంచిపేరు తేవాలని పేర్కొన్నారు. మలాది శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ సంవత్సరము పదవతరగతిలో ప్రథమ, ద్వితీయ ర్యాంకులు పొందిన విద్యార్థులకు నగదు పురస్కారాలు అందిస్తామని పేర్కొన్నారు. పిల్లలు కష్టపడి చదవాలని ధైర్యంగా సమస్యలు ఎదుర్కోవాలని పేర్కొన్నారు. చందలూరి నారాయణరావు పాఠశాల తరపున రోటరీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సందిరెడ్డి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు కపర్థి, పార్థసారథి,సుబ్బారావు, లక్ష్మి మేడం తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు అతిక్రమించొద్దు.. ప్రభుత్వానికి చెడ్డపేరు తేవొద్దు

**– చీరాల ఆర్డీవో సూర్యనారాయణరెడ్డి**

**గుండ్లకమ్మ, చిలకలేరు ప్రాంతాలు పరిశీలన**



అద్దంకి మేజర్‌న్యూస్: ఇసుక తవ్వకంలో నిబంధనలు అతిక్రమించొద్దని, ప్రభుత్వానికి చెడ్డపేరు తేవొద్దని చీరాల ఆర్డీవో జీ సూర్యనారాయణరెడ్డి అన్నారు. గుండ్లకమ్మ, చిలకలేరు ప్రాంతాలు పరిశీలను ఆయన శుక్రవారం సాయంత్రం పరిశీలించారు..గుండ్లకమ్మ నది ఒడ్డున ఇసుక జల్లెడపడుతున్న కూలీలు ట్రాక్టర్ చోదకులతో మాట్లాడారు. అద్దంకి ప్రాంతంలో ఇసుక తవ్వకాలకు ఎలాంటి అనుమతులు లేవన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తవ్వకాలు జరిపినట్లయితే కొన్నాళ్లకు వంతెన ప్రమాదం బారిన పడటం ఖాయమన్నారు. పోలీసు, రెవిన్యూ యంత్రాంగంతో పహారా ఏర్పాటు చేస్తున్నప్పటికీ దొడ్డిదారిన, రాత్రిళ్లు ఇసుక తవ్వకాలు జరుగుతున్నట్లు సంఘటనా స్థలాన్ని బట్టి అంచనా వేసినట్లు చెప్పారు. ఇసుక అక్రమ తరలింపుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని, ఇకపై ఇసుక తవ్వకాలకు వాహనాలు ఏర్పాటు చేయొద్దని హెచ్చరించారు. ఆయన వెంట రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## సచివాలయంలో మొక్కలు నాటిన ఎస్‌టిఆర్

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని హాజీపురం సచివాలయంలో స్వచ్ఛతే సేవ కార్యక్రమంలో భాగంగా సచివాలయంలో మొక్కలు నాటిన మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, హాజీపురం సర్పంచ్ ఎర్రంరెడ్డి రామసుబ్బమ్మ, ఎంపీటీసీ సభ్యులు ఉడుముల సుబ్బారెడ్డి, మండల తెలుగుదేశం నాయకులు గాయం రామిరెడ్డి, తాతపూడి బుజ్జి దేవిరెడ్డి, రాజారామిరెడ్డి సుమిత్ర, తిరుపతిరెడ్డి బాలు, హాజీపురం గ్రామ తెలుగుదేశం నాయకులు గద్దె వెంకట్రామయ్య, గోన ఇర్మియ, దారా రాజేష్, జల్ది ఏసుదాసు, గోన చెంచయ్య, వేశపోగు ప్రసాద్, కొదమల ఆంథ్రియ, సచివాలయ సెక్రెటరీ రామ కృష్ణారెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొని మొక్కలు నాటారు.



## ఆఘమేఘాలపై సీఎం పర్యటనకు ఏర్పాట్లు

### చాకచక్యంగా వ్యవహరించిన కలెక్టర్, ఎస్పీలు

### తక్కువ సమయంలో చాకచక్యంగా ఏర్పాట్లు




ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాకలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎస్పీ ఏఆర్ దామోదర్ ప్రత్యేకవ్యూహంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటన విజయవంత మయ్యింది. తక్కువ సమయం ఉన్నప్పటికీ ఆగమేఘాలపై పర్యటన ఏర్పాట్లు, పటిష్ట బందోబస్తు మధ్య ప్రశాంతంగా పూర్తి చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జిల్లాలోని మద్దిరాలపాడులో 'ఇది మంచి ప్రభుత్వం' అనే కార్యక్రమానికి విచ్చేసిన సందర్భంగా చదలవాడలోని సాయి విష్ణు విల్లాస్ చతుర్వాటిక హెలిప్యాడ్ ఏరియా వద్ద గుంటూరు రేంజ్ ఐజి సర్వ శ్రేష్ట త్రిపాఠి, ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ మర్యాద పూర్వకంగా కలిశారు. తదుపరి నాగులుప్పలపాడు మండలం, మద్దిరాలపాడు గ్రామంలో సభకు ముఖ్యమంత్రి పాల్గొని తిరిగి బయలుదేరారు. ముందుగా హెలిప్యాడ్, వి.ఐ.పి రూట్ బందోబస్తు మద్దిరాలపాడులోని సభా, పలు గృహాలను సందర్శించే ప్రదేశాలు, పార్కింగ్ ప్రదేశాలను గుంటూరు రేంజ్ ఐజి, జిల్లా ఎస్పీ భద్రతా ఏర్పాట్లు పరిశీలించారు. జిల్లా పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమైన బందోబస్తు, భద్రతా ఏర్పాట్లు చేసి సీఎం పర్యటన విజయవంతంగా నిర్వహించినట్లు ఎస్పీ తెలిపారు.

## పార్వతి దంపతుల ఇంటికి చంద్రబాబు



మద్దిరాలపాడు, మేజర్‌న్యూస్: మద్దిరాలపాడు పర్యటనలో భాగంగా తాళ్లూరి జగ్గయ్య (67), పార్వతి దంపతుల ఇంటికి ముఖ్యమంత్రి వెళ్లారు. కుటుంబం గురించి ఆరా తీయగా తమకు ఐదు ఎకరాల పొలం ఉందని, మరో ఐదు ఎకరాలు కౌలుకు తీసుకుని శనగ, జామాయిల్ సాగుచేస్తున్నానని జగ్గయ్య చెప్పారు. అయితే శనగలో నష్టం వచ్చిందని ముఖ్యమంత్రికి తెలిపారు. ప్రస్తుతం తనకు వృద్ధాప్య పింఛను వస్తున్నట్లు ముఖ్యమంత్రికి ఆయన చెప్పారు. తనలాంటి రైతులపై భారం పడకుండా ఎరువుల రేట్లు తగ్గించాలని ముఖ్యమంత్రిని ఆయన కోరారు.







# సీఎం చంద్రబాబుకు సాదర స్వాగతం

### హెలీప్యాడ్ వద్ద పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికిన మంత్రులు స్వామి, గొట్టిపాటి, ఎంపి మాగుంట, ఎమ్మెల్యేలు, కలెక్టర్, ఎస్పీ

ఒంగోలు,మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకాశం జిల్లా పర్యటన విజయవంతంగా ముగిసింది. కూటమి ప్రభుత్వం ఏర్పడి వందరోజుల పరిపాలన పూర్తి కావడంతో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి హెూదాలో తొలిసారి జిల్లాకు వచ్చిన ఆయనను ఉమ్మడి ప్రకాశం జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర సాంఘిక సంక్షేమ, సచివాలయాలు, వయోవృద్ధులు, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి, బాపట్ల పార్లమెంటు సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్, సంతనూతలపాడు ఎమ్మెల్యే బి.ఎన్. విజయ్ కుమార్, కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, చీరాల ఎమ్మెల్యే ఎం.ఎం. కొండయ్య, దర్శి ఇన్‌చార్జ్ గొట్టిపాటి లక్ష్మీ, గుంటూరు రేంజ్ ఐజి సర్వ శ్రేష్ట త్రిపాఠీ, జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, ఎస్పీ ఏ.ఆర్. దామోదర్, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, మార్కాపురం సబ్ కలెక్టర్ బి.సహదిత్ వెంకట్ త్రివినాగ్, ఇతర అధికారులు, పలువురు ప్రజా ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలసి ఘన స్వాగతం పలికారు. మధ్యాహ్నం 2:32 గంటలకు 'చతుర్వాటిక విల్లాస్'లో ముఖ్యమంత్రి హెలికాప్టర్ ల్యాండ్ అయింది. సాయంత్రం 5:30 గంటలకు హెలికాప్టర్ టేక్ ఆఫ్ అయింది. ప్రకాశం జిల్లాకు ముఖ్యమంత్రి వస్తున్నారని తెలిసిన గంటల వ్యవధిలోనే పోలీసులు గట్టి భద్రతా చర్యలు తీసుకోవడంతో





పాటు వివిధ శాఖలు సమన్వయంతో పనిచేసి ఏర్పాట్లు చేయడంతో ముఖ్యమంత్రి పర్యటన విజయవంతంగా ముగిసింది.







# మాట తప్పని ఎన్డీయే ప్రభుత్వం

- రూ 4 వేలు పెన్షన్ పెంపుతో పెన్షన్‌దారుల్లో ఆనందం
- ప్రజల సంక్షేమమే లక్ష్యంగా చంద్రన్న సుపరిపాలన
- 100 రోజుల ఎన్డీయే పాలనపై ప్రజలంతా సంతృప్తి
- మద్దిరాలపాడు 'ఇది మంచి ప్రభుత్వం' సభలో ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మాట తప్పని ఎన్డీయే ప్రభుత్వంగా 100 రోజుల సుపరిపాలనను అందించిందని సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్ విజయకుమార్ అన్నారు. మద్దిరాలపాడులో జరిగిన ఇది మంచి ప్రభుత్వం సభలో బీఎన్ ప్రసంగించారు. ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికినీ ఇచ్చిన హామీ మేరకు రూ.4వేలకు పెన్షన్ పెంచిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లో మెగా డిఎస్సీ, అన్నా క్యాంటినల ప్రారంభం, ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు వంటి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. ప్రతి గ్రామంలో గ్రామసభలు నిర్వహించి గ్రామాల అభి వృద్ధికి చేపట్టాల్సిన పనులు నిర్ధారించి చేపట్టేలా చర్యలు తీసుకున్న ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి దక్కు తుందన్నారు. విజయవాడలో వరదలు వచ్చినప్పుడు ముఖ్యమంత్రి 10రోజుల పాటు వరద బాధితుల మధ్య వుండి వారికి బరోసా కల్పించిన ఘనత ముఖ్యమంత్రికి దక్కుతుందన్నారు. నియోజకవర్గంలో గతంలో తమరు ముఖ్యమంత్రిగా ఉన్నా సమయంలో రెండు చెక్ డ్యామ్‌లు మంజూరు చేయగా, ప్రస్తుతం ఆ పనులు నిలిచి పోయివున్నాయని, వాటిని నిర్మించాల్సిన అవసరం వుందని, అలాగే జల జీవన్‌మిషన్ కింద నియోజక




వర్గంలోని అన్నీ గ్రామాలకు ప్రతి ఇంటికి వాటర్ కనెక్షన్ ఇవ్వాల్సి వుందని, అలాగే సిసి రోడ్లు, డ్రైన్స్ నిర్మాణాలు చేపట్టాల్సిన అవసరం వుందని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకురావడం జరిగింది.

**గ్రామంలో మౌళిక వసతులు కల్పించాలి**
**- గ్రామ సర్పంచి స్వర్ణ అనురాధ**

గ్రామ సర్పంచి శ్రీం అతి స్వర్ణ అనురాధ మాట్లాడుతూ మూడు వేల జనాభా వున్నా ఈ గ్రామంలో పారిశుధ్య, త్రాగునీరు, డ్రైనేజి, కరెంటు స్తంభాలు ఏర్పాటు వంటి సమస్యలు వున్నాయని ఆమె ముఖ్యమంత్రి దృష్టికి తీసుకురావడం జరిగింది.

**రూ 4 వేలు పెన్షన్ పెంపు ఎంతో ఆనందం**
**- గ్రామ మహిళా మండవ సుశీల**

ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన మండవ సుశీల తన అభిప్రాయాన్ని తెలుపుతూ ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికినీ ఇచ్చిన మాట ప్రకారం రూ.4వేలకు పెన్షన్‌ను పెంచడం ఎంతో సంతోషంగా వుందని, నేను ఒంటరి మహిళనని, ఆ పెన్షన్‌తో జీవనం సాగిస్తున్నానని, జీవితాంతం రుణపడి ఉంటానని ముఖ్యమంత్రికి తన కృతజ్ఞత తెలియచేశారు.

**ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌తో ప్రజల్లో భరోసా**
**- గ్రామ వాసులు వెంకట శేషయ్య, గీతా రాణి**

గ్రామానికి చెందిన వి. వెంకట శేషయ్య, డా. ఎం. గీతా రాణి తన అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు చేసి ప్రజల్లో భరోసా కలిపించిన ఘనత ముఖ్యమంత్రి దక్కుతుందన్నారు. తొలుత ప్రకాశం జిల్లాలోని గ్రామాలలో అంతర్గత సిమెంట్ రోడ్లు, సిమెంట్ కాలువలు, తారు రోడ్లు మరియు టూరిష్టు ప్రాంతాలలో సిమెంట్ రోడ్ల నిర్మాణాలకు సంబంధించి 124.20 కోట్లతో చేపట్టనున్న 1144 పనులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ, సచివాలయాలు, వయోవృద్ధులు, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి, రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్, ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, బాపట్ల పార్లమెంటు సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్, కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి, కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు, చీరాల శాసనసభ్యులు ఎం.ఎం. కొండయ్య, గుంటూరు రేంజ్ ఐజి సర్వ శ్రేష్ట త్రిపాఠీ, జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, ఎస్పీ ఏ.ఆర్ దామోదర్, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ, మార్కాపురం సబ్ కలెక్టర్ బి.సహదిత్ వెంకట్ త్రివినాగ్, ఇతర అధికారులు, పలువురు ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా శ్రేయస్సే కూటమి లక్ష్యం

### - డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి -

దర్శి, మేజర్‌న్యూస్: ప్రజలు కోసం నిరంతరం పనిచేసే ప్రభుత్వం టిడిపి అని, రాజకీయాలు కోసం నియోజకవర్గంలో వివాదాలు సృష్టించవద్దు అని వైకాపా నాయకులు హితావు పలికారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం దర్శి పట్టణంలో 10వ వార్డులో దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు అమలు తీరు ప్రజల కోసం ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను వివరించారు. ఈసందర్భంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ 100 రోజుల్లో మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ నాయకులు యువతకు స్ఫూర్తి ప్రదాత మంత్రి నారా లోకేష్‌బాబు, జిల్లా మంత్రి బాల వీరాంజనేయ స్వామి, విధ్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపీ మాగుంట శ్రీనివాస రెడ్డి సారధ్యంలో మన ప్రాంతంలో అనేక కార్యక్రమాలను చేపట్టామన్నారు. ఈ కార్యక్రమాలో మాజీ ఎం.ఎల్.ఎ నారపుశెట్టి పాపారావు, మున్సిపల్ చైర్మన్ పిచ్చయ్య, 10వ వార్డు కౌన్సిలర్ పసుపులేటి శేషమ్మ దత్త త్రేయ టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, మహిళలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# పట్టణంలోని సమస్యలను పరిష్కరించండి



రేపల్లే, మేజర్‌న్యూస్: పట్టణంలో వివిధ సమస్యలతో ప్రజలు నానా ఇబ్బందులు గురవుతున్నారని పట్టణ ఆదర్శ వేదిక కన్వీనర్ యడ్లపల్లి కిషోర్ బాబు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం పట్నంలోని సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యడ్లపల్లి మాట్లాడుతూ పురపాలక సంఘ పరిధిలో గతంలో చైర్మన్ గా డాక్టర్ మైనేని సీతారామయ్య పని చేసిన సమయంలో అప్పటి జనాభాను దృష్టిలో ఉంచుకొని మంచినీటి పైపులైను ఏర్పాటు చేశారని ప్రస్తుతం జనాభా పెరిగి కనెక్షన్లు పెరగడంతో ప్రధాన రహదారుల వెంట పైపులైను లు లీకేజీలయి నీరు వృధాగా పోతుందని తద్వారా ప్రజలకు నీరు సరఫరా లో ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. గత ఎన్నో సంవత్సరాలుగా పట్టణాన్ని పట్టిపీడిస్తున్న మురుగుపారుదల కాలువలకు సైడ్ గోడలు నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. టిడ్కో గృహాలకు నగదు చెల్లించి సంవత్సరాలు గడుస్తున్నా నేటి వరకు కూడా లబ్ధిదారులకు గృహాలు కేటాయించలేదని తద్వారా చాలీచాలని జీతాలతో కుటుంబాలు పోషించుకుంటూ అప్పుల పాలవుతున్నారని వెంటనే స్పందించి లబ్ధిదారులకు గృహాలు కేటాయించాలని కోరారు. వీధి కుక్కలను నిర్మూలించి ప్రజల ప్రాణాలను కుక్క కాటు నుంచి కాపాడాలని డిమాండ్ చేశారు. అధికారులు ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కార దిశగా అడుగులు వేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని లేకపోతే పారుదల కానీ మురుగుతో దోమలు పెరిగే విష జ్వరాలకు ప్రజలు గురికావడం జరుగుతుందని వెంటనే దోమల నివారణ చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆదర్శ వేదిక నాయకులు కూనపరెడ్డి వెంకటేశ్వర్లు, బివి మోహన్ రావు, నల్లూరు సాయి కృష్ణమాచార్యులు, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ శానిటేషన్ వర్కర్ల సమస్యలు పరిష్కారించాలి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని వివిధ పాఠశాలలో పనిచేస్తున్న స్కూల్ శానిటేషన్ వర్కర్ల సమస్యలు పరిష్కారం చేయాలని గిద్దలూరు తాసిల్దార్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి బండ నరసింహులు మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న శానిటేషన్ వర్కర్లకు గత ఎనిమిది నెలలుగా గౌరవ వేతనము రాకపోవడంతో వారి కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాయని అన్నారు. ఈ అంశంపై పలు మార్లు మండల విద్యాశాఖ అధికారులకు విన్నవించు కున్న సమస్య పరిష్కారం కాలేదని అన్నారు. సమస్య పరిష్కారం కోసం జిల్లా ఉన్నత అధికారులు చర్యలు తీసుకొని 8 నెలల గౌరవ వేతనం చెల్లించాలని డిమాండ్ చేయడం జరిగింది. కనీస వేతనం, ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రతి వర్కర్‌కు ప్రమాద బీమా, పెన్షన్ అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశా రు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకురాలు పుష్ప, సమీరా, ఎం.రాధా, మౌలాలి, జహీరాబి తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే సిబ్బందిని సన్మానించిన బీజేపీ నాయకులు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణ బీజేపీ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో గిద్దలూరు రైల్వే స్టేషన్‌లో స్టేషన్ ఎస్ఐకె పిచ్చిరెడ్డిని సన్మానించడం జరిగింది. ప్రతి రోజూ కొన్ని లక్షల మంది ప్రయాణికులు రైల్వేల ద్వారా తమ గమ్య స్థానాలకు వెళుతున్నారు. వారికి ఎటువంటి అభద్రత లేకుండా వారికి ధ్వర్యం కల్పించడంలో భద్రతా సిబ్బంది ముఖ్యపాత్ర పోషిం చడం ఎంతో గర్వ కారణమన్నారు. వారిని సన్మానించడం ఎంతో గర్వంగా ఉంది అని పట్టణ అధ్యక్షులు తెలియ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ షఫీ, జిల్లా ఓబిసి మోర్చ కార్య వర్గ సభ్యులు వీర చక్రం, సీనియర్ నాయకులు మారుతి ప్రసాద్, బీజేపీ యువ నాయకులు కృష్ణ, టీడీపీ నాయకు లు లకుమారపు శ్రీను పాల్గొనడం జరిగింది. అంతే కాకు ండా రైల్వే సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ అల్తాఫ్ హుస్సేన్, కానిస్టేబుల్స్ శేషయ్య, సాంబశివ రావు, రసూల్ పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి ఒక మొక్క నాటాలి

- ఎంపీడీవో రామచంద్రరావు



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా తల్లి పేరుతో ఒక మొక్క నాటడం కార్యక్రమంలో భాగంగా వెలిగండ్ల మండలంలోని మొగళ్ళూరు గ్రామపంచాయతీ నందు శుక్రవారం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్. రామచంద్రరావు, విస్తరణ అధికారి తాతపూడి సుకుమార్ పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని మొక్కలు నాటడం వలన పర్యావరణాన్ని కాపాడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది, స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ అన్నపురెడ్డి కృష్ణారెడ్డి, గ్రామ స్థాయి ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొనడం జరిగినది.

# పోటీ ప్రపంచంలో ఉన్నత శిఖరాలను అందుకోవాలి




రేపల్లే, మేజర్‌న్యూస్: పోటీ ప్రపంచంలో ఉన్నత శిఖరాలను అందుకోవాలంటే మారుతున్న కాలానికి అనుగుణంగా యువత నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని స్థానిక ఏ.బి.ఆర్ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కోటేశ్వరరావు సూచించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ వారి ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఎ బి ఆర్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ నందు మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాకు ప్రముఖ కంపెనీలైన అపెక్స్ సొల్యూషన్స్, రిలయన్స్ ట్రెండ్స్, డిక్సన్ కంపెనీ ప్రతినిధులు హాజరవడం జరిగింది. ఈ కంపెనీలకు 25 మంది సెలెక్ట్. 62 మంది షార్ట్ లిస్ట్ ఇవ్వడం జరిగినది .ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎ . కోటేశ్వర రావు మాట్లాడుతూ నిరుద్యోగ యువత యువకులను ఉద్దేశించి పెద్ద ఉద్యోగమైన, చిన్న ఉద్యోగంతోనే ప్రారంభమవుతుందని అలాగేఉద్యోగ అవకాశము దూర ప్రాంతంలో వచ్చిన గాని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నైపుణ్యాభివృద్ధి సంస్థ సిబ్బంది సీ.హెచ్. రవి కుమార్ , ఎం . బుల్లియ్య, ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ జిల్లా ఎట్క.పి. హారిక సీడాప్ సిబ్బంది రాంబాబు, అరుణ్ బాబు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## బాలికలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని రామన్నపేట పంచాయితీ బాపయ్య నగర్‌లో ఉన్న ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థినులకు శుక్రవారం వేటపాలెం ఎస్ఐ ఎం.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించారు. మైనర్ బాలికలపై కామాంధుల కళ్ళు పడుతున్నాయని, తప్పు జరగకుండా ఉండాలంటే గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై బాలికల్లో అవగాహన తప్పనిసరి అన్నారు. మీలోఎవరికైనా ఎటువంటి ఇబ్బందులు ఉన్న పోలీసులను ఏ సమయంలోనైనా సంప్రదించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బం ది, గిరిజన ఆశ్రమ పాఠశాల ఉపాధ్యా య ఉపాధ్యాయుని సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధి లక్ష్యంగా మంచినీటి చెరువు ఆధునీకరణ



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: కోమలి గ్రామంలో గత ప్రభుత్వం చూసిన చిన్న చూపుకి మంచి నీటి చెరువు తూటి కడతో పూర్తిగా నిండిపోయి కనీస నీరు నిల్వ ఉండటానికి కరువైంది. నూతన ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఆ గ్రామ నాయకులు కిషోర్ రెడ్డి శాసన సభ్యులు వేగేశన నరేంద్ర దృష్టికి తీసుకువెళ్లటం తో శుక్రవారం ఆ చెరువుకు మోక్షం లభించింది. అభివృద్ధి అంటే ఎలా ఉంటుందో నేను చేసి చూపుతా అని మాట ఇచ్చిన వర్మ ప్రథమంలో కోమలి గ్రామ చెరువు శుభ్రం చేసి ప్రజలకు త్రాగునీరు అందించే ఏర్పాట్లు చకచకా చేస్తున్నారు. అనుకున్నది తడవుగా వర్మ ఆ గ్రామ నాయకుడు కిషోర్ రెడ్డి ని చెరువు శుభ్రం చేయమనటం తో వెంటనే ఆ పనులు ప్రారంభించి గ్రామస్తుల మన్ననలు పొందితున్నారు. ఇంత కాలం మరుగున పడిన చెరువును మరల నూతనంగా తయారు చేస్తుండటం ఇక కల అని గ్రామస్తులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. గతంలో చెరువు మరమ్మత్తులు కోసం ఎంత వెచ్చించిన ఫలితం సూన్యం అని ప్రజలు ఆ గ్రామంలో మాట్లాడుకుంటున్నారు. తన రాజకీయ గురువు వేగేశన మాట తో ముందు కొచ్చి చెరువు పనులు చేస్తున్న కిషోర్ ను గ్రామస్తులు అభినందనలు తెలుపుతున్నారు. ఇప్పటి వరకు మాటల నాయకులని చూసాం కానీ ఇప్పుడు చేతల నాయకుడిని చూస్తున్నాం అని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## నేడు కొమరోలులో ఇది మంచి ప్రభుత్వం



కొమరోలు, మేజర్ న్యూస్: మండల కేంద్రమైన కొమ రోలులో ని గ్రామ పంచా యతీ కార్యాలయంలో నేడు అనగా శనివారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం స్థానిక ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో జరగనున్నట్లు ఎంపీడీవో డి.నరసయ్య శుక్రవారం నాడు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ఏర్పాటు చేసి వంద రోజులు అయిన సందర్భంగా ప్రభుత్వం ప్రజలకు అందించిన సంక్షేమాన్ని ప్రజల కు చేసిన మంచిని వివరించే దిశగా ఈ కార్యక్రమం జరుగుతుందని, కావున ప్రజా ప్రతినిధులు, మండల, ప్రజలు, సిబ్బంది తప్పక కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# నేడు వెదుళ్ళచెరువులో 'ఇది మంచి ప్రభుత్వం'



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని వెదుళ్ళ చెరువు పంచాయతీలో శనివారం సాయంత్రం 5:30 గంటల సమయంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం జరుగుతుందని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి శుక్రవారం పత్రికా విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కనిగిరి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొని వంద రోజుల్లో ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాల గురించి వివరిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని నాయకులు అధికారులు ప్రజా ప్రతినిధులు హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కనిగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శ్యామల కాశిరెడ్డి, కనిగిరి నియోజకవర్గ రైతు అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్ రెడ్డి, మండల రైతు అధ్యక్షుడు మీనిగా కాశయ్య, మండల తెలుగు యువత అధ్యక్షుడు కర్నాటి భాస్కర్ రెడ్డి, చోడవరం మాజీ సర్పంచ్ సానా జైపాల్ రెడ్డి, కేసరి రమణారెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ వంద రోజుల పాలన ప్రజా వంచక పాలన



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం వందరోజుల పాలన ప్రజా వంచక పాలన అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు లంక శ్రీనివాసరావు విమర్శించారు. శుక్రవారం భట్టిప్రోలులో విలేకరుల సమావే శంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వందరోజుల పాలన గురించి గొప్పలు చెప్పుకుంటుంది తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు.ఎన్నికల సందర్భంగా ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రభుత్వం పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఒక్క పథకం అన్నా అమలు చేశారా అని ఆయన ప్రశ్నిం చారు. కేవలం ఎన్ని కల సమయం లో ప్రజలకు మోసపూరిత హామీ లు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రబాబు నాయుడు వాటిని తుంగలో తొక్కేస్తూరని ప్రజలు గ్రహించకపో వడం విచారకర మన్నారు. ఎటువంటి సంక్షేమ పథకాలు, ఇచ్చిన హామీలు అమలు చేయకుండా తమ వంద రోజు పాలన గురించి చంద్రబాబు నాయుడు గొప్పలు చెప్పుకుం టూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని శ్రీని వాసరావు విమర్శించారు. కూటమి ప్రభుత్వ వంద రోజులు పాలనలో కక్షలు, కార్పన్యాలు, అక్రమ కేసులు, నిర్బంధాలు,ప్రభుత్వ అధికారులను భయపెట్టే విధానం తప్ప ఇంకేమీ లేదనిఆయన పేర్కొన్నారు.ప్రజల పక్షంగా ప్రశ్నిస్తాను అనే పవన్ కళ్యాణ్ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని చంద్రబాబు నాయుడు ను ఎందుకు ప్రశ్నించట్లేదని విమర్శించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన నవరత్నాల పథకం హామీలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టగానే అమలు చేశారని గుర్తు చేశారు. ప్రజల పట్ల చిత్తశుద్ధి ఉంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల హామీలను అమలు చేయాలని శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.

# రైతులు కౌలు రైతుల సమస్యలు పరిష్కరించాలి



పంగులూరు, మేజర్ న్యూస్: రాష్ట్రంలో వ్యవసాయంలో రైతులు ,కౌలు రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రైతులు ఆందోళన చేశారు. ఈ మేరకు పంగులూరు తాసిల్దార్ నాగరాజరావు కు వినతి పత్ర%శీ%ను అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు మాట్లాడుతూ, ఖరీఫ్ సీజన్ ప్రారంభమై మూడు నెలలు గడిచి పోయిందని, వ్యవసాయానికి పెట్టుబడుల కోసం బ్యాంకులు ,ఇతర వడ్డీ వ్యాపారుల చుట్టూ రైతులు, కౌలు రైతులు తిరగవలసి వస్తుందని అన్నారు. ఈ పరిస్థితుల్లో ఎన్నికల హామీగా ప్రకటించిన అన్నదాత సుఖీభవ పథకం కింద 20వేల రూపాయలను ప్రభుత్వం పెట్టుబడి సహాయం కింద రైతులు అందజేయాలని, రైతులకు ఇది ఎంతో ఉపయోగపడుతుంది అన్నారు. రీ సర్వే జరిగిన గ్రామాల్లో పెండింగ్ లో ఉన్న పాస్ పుస్తకాలను 1బి, అడంగల్ రానందువల్ల రైతులు బ్యాంకు రుణాలకు అనర్హులవుతున్నారని చెప్పారు. గత 15 ,20 సంవత్సరాల నుండి వ్యవసాయం తీవ్రవబడుదుడుకులతో సాగుతుందని, అతివృష్టి ,అనావృష్టి ,పకృతి వైపరీత్యాలు కారణంగా, పంటల సక్రమంగా పండగ పోవటం, పండిన పంటలకు గిట్టుబాటు ధరలు లేకపోవడం వలన రైతులు అప్పుల పాలవుతున్నారన్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం సగటున ప్రతి రైతుకు 2,50,000 రూపాయల అప్పు ఉంది అన్నారు. సున్నా వడ్డీలు ,పావలా వడ్డీలు కూడా సక్రమంగా అమలు కావడం లేదని రామారావు విమర్శించారు. ప్రభుత్వం తక్షణమే రెండు లక్షల రూపాయలు మేరకు అన్ని బ్యాంకుల రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్లు పెట్టే జీవో నెంబర్ 22ను తక్షణమే రద్దు చేయాలని కోరారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్తును కొనసాగించాలన్నారు. భూ యజమాని సంతకంతో నిమిత్తం లేకుండా వాస్తవ సాగుదారులకు గుర్తింపు కార్డులు ఇచ్చి, అన్ని రైతు సంక్షేమ పథకాల్లో కౌలు రైతులకు కూడా వర్తింపజేయాలన్నారు. జిల్లాలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టులన్నిటికి నిధులు కేటాయించి పూర్తి చేయాలని, నాగార్జునసాగర్ ప్రాజెక్టు రెండవ జోన్ లో వరి పంటకు నీరు ఇవ్వాలని కాల్వ రిపేర్లు వెంటనే చేపట్టాలని కోరారు. రైతులు బాచిన హనుమంతరావు, రావూరి వెంకటేశ్వర్లు ,వడ్డవల్లి కోటయ్య ,గరికపాటి శంకర్, బాబు, పటాన్ ఖాసీం, వేమూరి సునంద బాబు, గుడిపాటి మల్లారెడ్డి, తలపనేని సుబ్బారావు, సంపెంగల వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఇటీవల ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా ఉన్నతాధికారులచే జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడుగా అవార్డు,ప్రశంసాపత్రం అందుకున్న నారిశెట్టి వెంకటరామయ్య అదేవిధంగా రోటరీ క్లబ్ జిల్లా స్థాయి నేషన్ బిల్డర్ అవార్డు అందుకున్న కె.రవీంద్రనాథ్ సన్మాన అభినందన కార్యక్రమం శుక్రవారం మండలంలోని శిలంవారిపల్లె కదిరి వెంకటనరసయ్య లక్ష్మమ్మ జిల్లా పరిషత్ ప్లస్ కళాశాలలో జరిగినది. ఈ సందర్భంగా ఎంఇఓ జె.ప్రసాదరావు, స్థానిక ఉపాధ్యాయులు ఉత్తమ అవార్డులు అందుకున్న ఉపాధ్యాయులను సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎంఇఓ మాట్లాడుతూ సమాజానికి అవసరమైన భావిభారత పౌరులను తీర్చిదిద్దుతూ అత్యంత గౌరవప్రదమైనది ఉపాధ్యాయవృత్తి అన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయ వృత్తికి న్యాయంచేస్తూ విద్యార్థులను అన్నిరంగాల్లో రాణించే విధంగా విద్యాభివృద్ధికి కృషిచేసి పనిచేసిన పాఠశాలల పరిధిలో గ్రామస్థులు విద్యార్థుల అభిమానాన్ని పొంది జిల్లాస్థాయిలో ఉత్తమ అవార్డులు అందుకోవడం అభినందనీయమని ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్న వెంకటరామయ్య, రవీంద్రనాథ్ లను ఆదర్శంగా తీసుకుని ఉపాధ్యాయులు విద్యాభివృద్ధికి కృషిచేయాలని అదేవిధంగా కష్టపడిన ప్రతిఉపాధ్యాయునికి తగిన గుర్తింపు ఉంటున్నదని అందుకనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్ది విద్యాభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఈసందర్భంగా ఎంఇఓ,పాఠశాల సిబ్బంది ఉత్తమ ఉపాధ్యాయులకు అభినందన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ జె.ప్రసాదరావు, ప్రధానోపాధ్యాయుడు యన్.తిరపతయ్య, సన్మాన గ్రహీతలు యన్.వెంకటరామయ్య, కె.రవీంద్రనాథ్, పాఠశాల ప్లస్ కళాశాల సిబ్బంది, పియంసి,విద్యార్థులు పాల్గొన్నారు.

## ముగిసిన నియోజకవర్గ స్థాయి క్రీడలు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: స్కూల్ గేమ్స్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గిద్దలూరు మండల స్కూల్ గేమ్స్ స్థానిక ఆదర్శ బిఈడి కళాశాలలో ఈనెల 19, 20 తారీకులలో అట్టహాసంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ పాఠశాలల క్రీడాకారులు పాల్గొని తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి గిద్దలూరు నియోజకవర్గ స్థాయి ఆటల పోటీలకు ఎంపిక కాబడ్డారు. అండర్ 17 బాలికల కబడ్డీలో జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల గిద్దలూరు విన్నర్స్ గాను, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉయ్యాలవాడ రన్నర్స్‌గాను, అండర్ 17 కోకోలో జడ్పీ హెచ్‌ఎస్ పీకే పల్లి విన్నేర్స్, రన్నర్స్ గా ఏపీ టీ డబ్ల్యూ ఆర్ ఎస్ గర్ల్స్, అండర్ 17 చెస్‌లో ఏపీటీ డబ్ల్యూఆర్‌ఎస్ విన్నర్స్ గాను,జడ్పీ గర్ల్స్ హైస్కూల్ రనర్స్ గాను, అండర్ 17 యోగాలో ఎం. సన గర్ల్స్ హై స్కూల్ గిద్దలూరు, కే చందన ఏపీటీడబ్ల్యూ ఆర్‌ఎస్, ఎన్.దీప్తి ఏపీ డబ్ల్యూ ఆర్‌ఎస్, బి.నాగశ్వేత జడ్పీ గర్ల్స్ హై స్కూల్ గిద్దలూరు వారు విజయం సాధించారు. అండర్ 14 చెస్‌లో షణ్ముఖి జడ్పీ గర్ల్స్ హైస్కూల్ గిద్దలూరు విన్నేర్స్‌గాను, సుధారాణి ఏపీటీడబ్ల్యూ ఆర్‌ఎస్ గిద్దలూరు రన్నర్స్ గాను, అండర్ 14 యోగాలో ఏం. సింధు, ఏపీటీడబ్ల్యూ ఆర్‌ఎస్, పి.నజురున్ జడ్పీ గర్ల్స్ హైస్కూల్,బి రాజేశ్వరి ఏపీ టీ డబ్ల్యూ ఆర్‌ఎస్, అఖిల ఏపీటీ డబ్ల్యూ ఆర్‌ఎస్, ఎన్ హన్సిక జడ్పీహెచ్‌ఎస్ కేఎస్ పల్లి, కోకో అండర్ 14 జడ్పీహెచ్‌ఎస్ పీకే పల్లి విన్నర్స్ గాను, ఏపీటి డబ్ల్యూ ఆర్‌ఎస్ రన్నర్స్ గాను, కబడ్డీ అండర్ 14 లో ఏపీటీ డబ్ల్యూఆర్‌ఎస్ విన్నర్స్ గాను, జడ్పీగర్ల్స్ హై స్కూల్ గిద్దలూరు రన్నర్స్ గాను, విజయం సాధించారు.

## తల్లి పేరుతో మొక్కలు నాటుదాం

### – పంచాయతీ కార్యదర్శి బ్రహ్మానందరెడ్డి పిలుపు –



పామూరు, మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరూ తల్లి పేరుతో ఒక మొక్క నాటాలని పట్టణ మేజర్ పంచాయతీ కార్యదర్శి వి.బ్రహ్మానందరెడ్డి పిలుపునిచ్చారు. స్వచ్ఛ తాహి సేవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పంచాయతీ కార్యాలయం ఆవరణంలో తల్లి పేరుతో ఒక మొక్క నాటి కార్యక్రమం పంచాయతీ కార్యదర్శి బ్రహ్మానంద రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛమైన గాలి కోసం ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ జూనియర్ అసిస్టెంట్ రత్న కుమార్, రజనీకాంత్, మహేష్, సురేష్, శరత్, మల్లీశ్వరి, విష్ణు ప్రియ, ధనలక్ష్మి సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

## సియం సహాయనిధికి లక్ష రూపాయల విరాళం

పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: విజయవాడ వరద బాధితుల సహాయార్థం దోర్నాల పట్టణంలోని బియం డిగ్రీ కళాశాల యాజమాన్యం వారు లక్ష రూపాయలను సీఎం సహాయనిధి కింద యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబుకి అందించారు. ఈ సందర్భంగా వరద బాదితుల పక్షాన తమవంతు కృషి చేసినందుకు ఎరిక్షన్ బాబు బియం డిగ్రీ కళాశాల యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో బి.ఎం.డిగ్రీ కాలేజీ



అధినేత బట్టు రమణారెడ్డి, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఏరువా మల్లికార్జునరెడ్డి, బట్టు సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## వరదబాధితులకు బ్రహ్మానందరెడ్డి రూ.50వేలు చెక్కు అందజేత



ఉలవపాడు, మేజర్‌న్యూస్: విజయవాడ వరద బాధితుల సహాయార్థం కోసం మండలంలోని బద్దిపూడి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ ఆంధ్ర ప్రదేశ్ టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ బోర్డు మెంబర్ కూనం బ్రహ్మానందరెడ్డి కరేడు పంచాయితీలోని కొత్తపల్లెపాలెంలో జరిగిన ఇది మంచి ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా కందుకూరు శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుకు శుక్రవారం రూ.50వేల చెక్కును అందజేసి ఆయన దాతృత్వాన్ని చాటుకున్నారు. అలాగే స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల సిబ్బంది విద్యార్థులు కలిపి రూ.25,050లు మరో టిడిపి నాయకులు బండి తిరుపతిరెడ్డి రూ.10వేలు విరాళాన్ని ఎమ్మెల్యేకు అందించారు. ఈసందర్భంగా దాతలను ఎమ్మెల్యే అభినందించారు.

## టిడిపి ప్రభుత్వం వంద రోజుల పాలనపై కరపత్రాలు పంపిణీ



సంతనూతలపాడు, మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వందరోజుల పరిపాలనపై రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి సంబంధించి పలు గ్రామాల్లో కరపత్రాలు పంపిణీ చేశారు. స్థానిక గానుగుపాలెంలో అధికారులు, సచివాలయం సిబ్బంది, టిడిపి నాయకులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తుల ఆధ్వర్యంలో కరపత్రాలను పంపిణీ చేశారు. తదుపరి గృహ ప్రాంగణమునందు, ఇది మంచి ప్రభుత్వ కార్యక్రమానికి సంబంధించి స్టిక్కర్లను అంటించారు. మొదటి రోజున 30 గృహాలను సందర్శించారు. ప్రభుత్వ పనితీరు, సమస్యలపై వీరు గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ డి.వెంకారెడ్డి, సంతనూతలపాడు సర్పంచ్ దర్శి నాగమణి, పంచాయతీ కార్యదర్శి ఎం.కిరణ్ కుమార్, బిల్ కలెక్టర్ బాబురావు, సంతనూతలపాడు టిడిపి అధ్యక్షులు బొడ్డు శంకర్ బాబు, మండల టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు ఆర్‌వి.సురేష్ బాబు, టిడిపి నాయకులు చిట్టెంశెట్టి శ్రీనివాసరావు, సాదినేని శ్రీరామూర్తి సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 'ఇది మంచి ప్రభుత్వం'



టంగుటూరు, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం ఏర్పాటై 100 రోజులు పూర్తి అయిన సందర్భంగా టంగుటూరు పంచాయతీ రామాలయం వీధిలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమలో జయంత్‌బాబు మాట్లాడుచు, చెప్పిన హామీ ప్రకారం పెన్షన్ 4వేలు ఇంటింటికి పంచుతున్న ఘనత మన ప్రభుత్వం చంద్రబాబుకే దక్కుతుందన్నారు. రాబోవు రోజుల్లో అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడుతుంది అన్నారు. మండల పార్టీ అధ్యక్షులు కామని విజయ్ కుమార్, బెజవాడ వెంకటేశ్వర్లు, సర్పంచ్ మమత, పెద్దసంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

**హనుమంతునిపాడులో...**



మండల పరిధిలోని తిమ్మారెడ్డి పల్లి గ్రామపంచాయతీలో శుక్రవారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమంలో ప్రతి ఇంటి వద్దకు వెళ్లి వందరోజుల పాలనలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ తిమ్మారెడ్డిపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు టిడిపి నాయకులు సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి ఇది మంచి ప్రభుత్వం పోస్టర్స్ అంటించి చేసిన కార్యక్రమాల కరపత్రం అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కుందూరు బ్రహ్మారెడ్డి, కుందూరు నారాయణరెడ్డి, దోసపాటి నరసయ్య, ముక్కు శ్రీనివాసుల రెడ్డి, కోటపాటి శేషయ్య, సచివాలయ సిబ్బంది, ఆర్‌బికే సుమ, వెల్ఫేర్ అసిస్టెంట్ నాగేశ్వరి, మహిళా పోలీస్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ అనిల్ రెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 25న పాఠశాల స్థాయి జెవివి సైన్స్ సంబరాలు



కొమరోలు, మేజర్‌న్యూస్: ఈనెల 25న పాఠశాల స్థాయి లో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబరాలు జరగనున్నట్లు మండల జెవివి అధ్యక్ష కార్యదర్శులు అల్లూరయ్య, ఈశ్వర్ కుమార్ శుక్రవారం నాడు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక చెకుముకి సంబరాల పోస్టర్లు స్థానిక ఎంఈఓ వెంకటరత్నం ఆవిష్కరించడం జరిగింది. ఈ పోటీల్లో అన్ని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లోని ఎనిమిది తొమ్మిది పదో తరగతి విద్యార్థులు పాల్గొనాలని వారు కోరారు. పాఠశాల స్థాయి అనంతరం మండల స్థాయి, నియోజకవర్గ స్థాయి, జిల్లా స్థాయి సంబరాలు జరుగుతాయని తెలియజేశారు. కార్యక్రమంలో జెవివి నాయకులు విశ్వరూపం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఈ-పంట నమోదు తప్పనిసరి



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల వ్యవసాయ శాఖ అధికారి ఐ.కాశీ విశ్వనాథ్ శుక్రవారం మండలంలోని రామన్నపేట రెండవ రైతు సేవా కేంద్రంలో ఏఈఓ, వీఏఏ, విహెచ్ఎలతో సమావేశం నిర్వహించి ఖరీఫ్ పంట సీజన్ జరుగుతున్నందున రైతులకు ఈ పంట వల్ల లాభాలను తెలియజేసి త్వరితగతిన ఈ పంట, ఈ కేవైసీ పూర్తి చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. అలాగే ఈ పంట నమోదుకు సెప్టెంబర్ 25 తో ముగియనుందని రైతులకు తెలియపరచన్నారు. ఈ సందర్భంగా రైతు లకు ఈ-పంట నమోదు చేసుకోవడం తప్పనిసరి అని తెలుపుతూ, అలాగే రైతులు వీలైనంత త్వరలో వ్యవసా య సహాయకులకు సహకరించి నమోదును నూరు శాతానికి పెంచవలసిందిగా కోరారు. అలాగే సమావేశం లో పొలం పిలుస్తుంది, పంట కోత ప్రయోగం గురించి, పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ గురించి చర్చించడం జరిగింది అన్నారు.

## గర్భిణీలకు, బాలింతలకు సీమంతాలు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: స్థానిక మండలం పరిషత్ కార్యాలయంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో జరిపిన గర్భిణీలకు బాలింతలకు సామూహిక సీమంతాలు కార్య క్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం ఎంపీపీ బెల్లం నిర్మల సత్య నారాయణ ఎంపీడీవో కే జలజాక్ష్మి ముఖ్య అతి థిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాళ్ళు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు బాలింతలకు పౌష్టికాహారం ప్రతినెల తప్ప నిసరిగా అందిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో జరు గుమల్లి కామేపల్లి సెక్టార్ సూపర్వైజర్లు భారతి విజయ, ఆరోగ్య ఆశా కార్యకర్తలు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## 22న దామచర్ల ఆంజనేయులు వర్ధంతి వేడుకలు



జరుగుమల్లి, మేజ ర్న్యూస్: ఈనె ల 22వ తేదీన స్వర్గీ య మాజీ మంత్రి దామచర్ల ఆంజనేయులు 15వ వర్ధం తి వేడుకలు టంగుటూరు మండలం తూర్పు నాయుడుపాలెం గ్రామంలో ఈ వేడుకలు నిర్వహి స్తున్నట్లు మం డల టిడిపి కన్వీనర్ పోకూరి రవీంద్ర బాబు శుక్రవారం తెలిపారు. ఈ వర్ధంతి సందర్భంగా ఉచితంగా వైద్య శిబిరంతో పాటు నిర్వహించినట్లు ఆయ న తెలిపా రు. మండలం పరిధిలోని టిడిపి కార్య కర్తలు, నాయకులు, అభిమా నులు ఈ వర్ధంతి వేడుక లకు తప్పని సరిగా హాజరుకావాలని ఆయన తెలిపారు.

# సాదాసీదాగా మండల సర్వ సభ సమావేశం

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండల పరిషత్ కార్యాలయం లోఎంపిపి గుమ్మ పద్మజ అధ్యక్షతన శుక్రవారం రోజున మండల సర్వసభ్య సమావేశం సాదా సీదాగా సాగింది. గ్రామీణ ప్రాంత ప్రజలు ఎదుర్కొం టున్న మౌలిక వసతులు,ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, తదితర అంశాలపై ప్రతి మూడు నెలల కోసారి నిర్వహించే ఎంపీడీఓ కార్యాలయంలో సర్వస భ్య సమావేశం నామమాత్రంగా సాగింది.పూర్తి స్థాయిలో ప్రజా ప్రతినిధులు రాక,వచ్చిన వారితోనే సమావేశాన్ని తూతూ మంత్రంగా నిర్వహించి చేతులు దులుపు కున్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మూడు నెలలకు ఒకసారి నిర్వహించాల్సిన సర్వసభ్య సమావేశానికి పూర్తి స్థాయిలో ప్రజా ప్రతినిధులు హాజరు కాకపోవడం పలువురిని విస్మయానికి గురి చేసింది. మండల సరస భ్య సమావేశానికి పూర్తి స్థాయిలో ప్రజా ప్రతినిధులు హాజరు కాకపోవడంతో ప్రజల సమ స్యలను వివరించే వారు లేరని, అధికారులు ఆడిందే ఆట-పాడిందే పాటగా మారిందని ప్రజలు వాపోతు న్నారు. మండల సర్వసభ్య సమావేశంలో మండల సమస్యలపై కానీ అభివృద్ధి పై కానీ సమగ్రంగా చర్చ జరిగిన దాఖలాలు లేవని వాపోతున్నారు. మండలంలో ఎలాంటి అభివృద్ధి పనులు జరిగినవి,జరుగుతు న్నాయో మండల ప్రజల కు తెలియదు. సర్వసభ్య సమావేశంలో అభివృద్ధి పను లకు,వచ్చిన నిధులపై ఖర్చు అయిన తీరుపై సమావేశంలో ఇప్పటివరకు ఎవరూ అడిగి చర్చకు దారి తీసిన దాఖలాలు కనిపించడం లేదని ప్రజలు చెబుతు



న్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది ప్రసున్నదేవి, ఆస్పత్రి సూపరింటెండెంట్ వి.నా గమల్లేశ్వరి, ఆర్‌ఐ వెలుదండ్ల నాగేశ్వరరావు, జూని యర్ అసిస్టెంట్ అంజ నాయక్, అంగన్వాడి సూపర్వై జర్ అంజమ్మ, సిబ్బంది పంచాయతీ కార్య దర్శులు పాల్గొన్నారు. వివిధ గ్రామాల సర్పంచులు ఎంపిటీసీ లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మొక్కుబడిగా ఉపాధిహామీ సామాజిక తనిఖీ, గ్రామసభలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని గ్రామపంచాయతీల పరిధిలో 2023-24సంవత్సరానికి జాతీయ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులకు సామాజిక తనిఖీ బృందాలు ఆయా గ్రామాల్లో నిర్వహించిన సర్వేలకు సంబంధించి గ్రామసభలు నామమాత్రంగా కేవలం అతికొద్దిమంది నాయకులతో నిర్వహించి మొక్కుబడిగా గ్రామసభలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం మండలంలోని డిజిపేట, చింతపూడు, రెడ్డిగారికొత్తపల్లి,కె.అగ్రహారం, పుల్లగూరపల్లె, పెదగోగులపల్లె, నల్లమడుగుల గ్రామపంచాయతీలలో గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా సామాజిక తనిఖీ బృందాలు సేకరించిన వివరాలను చదివి వినిపించారు. కొన్ని గ్రామపంచాయతీలలో పనులు చేయకుండానే బిల్లులు చెల్లింపులు జరిపినట్లు అంతేకాకుండా గ్రామాలలో లేకుండా వలసలు వెళ్లిన వారిపై మస్టర్లు వేసినట్లు గ్రామాల



లో కూలీలవద్ద ఎక్కువవేతనం ఇప్పిస్తామని డబ్బులు వసూలుచేసి అవినీతికి పాల్పడినట్లు గుర్తించి గ్రామసభలలో ఆయా గ్రామాలలో ఉపాధిహామీ పథకం కింద చేపట్టిన పనులను సర్వేఅధికారులకు తెలిపారు. ఈ గ్రామసభలలో ఆయా గ్రామపంచాయతీల ప్రజాప్రతి నిధులు, సర్వే అధికారులు, ఉపాధి సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఇసుకపై ప్రత్యేక నిఘా ఏర్పాటు



జరుగుమల్లి, మేజర్న్యూస్: పాలేరు నుంచి అక్రమంగా అరికట్టేందుకు టీములు ఏర్పాటు చేసినట్లు మండల తాసిల్దార్ బి.జనార్ధన్ తెలిపారు. ఇప్పటికే కమిటీలు ఏర్పాటు చేసి జరుగుమల్లి చింతలపాలెం, కె.బిట్రగుంట పరిధిలో ఉన్న పాలేరు ఏ ఒక్క ఇసుక ట్రాక్టర్ అక్రమంగా తరలిస్తే వదిలే పరిస్థితి ఉండదని ఆయన సందర్భంగా తెలిపారు. ఎంతని వాడైన వదిలే పరిస్థితి ఉండదని ఆయన తెలిపారు. అనుమతి లేకుండా ఇసుక ఎవరు తరలించకూడదని కాకుండా చట్టానికి విరుద్ధంగా ఇసుక తరలిస్తే జైలు శిక్ష తప్పదు అన్నారు.

# సెయింట్ ఆన్స్‌లో సి.ఎన్.సి మెషిన్‌పై వర్క్ షాప్

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధి లోగల సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి నందు గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న సి.ఎన్.సి మెషిన్‌పై వర్క్ షాప్ విజయవంతంగా ముగిసిందని కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. జగదీష్ బాబు మాట్లాడుతూ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలోని 3, 4వ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు టెక్ ఫోర్స్ ప్రైవేట్ లిమిటెడ్ తిరుపతి వారి ఆధ్వర్యంలో రెండు రోజులపాటు వర్క్ షాప్ నిర్వహించడం జరిగిందని, ఈ వర్క్ షాప్‌లో 120 మంది విద్యార్థులు పాల్గొన్నారు. టెక్ ఫోర్ సంస్థ ప్రతినిధి జీ. కార్తీక్ విద్యార్థులకు ఉపయుక్తంగా సి.ఎన్.సి మిషన్‌పై పలు రకాల డిజైనింగ్ వర్క్స్ ఎలా చేయాలో, ఇండస్ట్రీలలో వివిధ రకాల అప్లికేషన్లను ఎలాఉపయోగిస్తారనేది విపులంగా



వివరించడం జరిగిందన్నారు. అనంతరం అక్రిడేషన్స్ డైరెక్టర్ డాక్టర్ సి. సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థి దశలోనే డిజైనింగ్ మరియు మ్యానుఫ్యాక్చరింగ్ రంగాలపై అవగాహన కలిగి ఉండటం వలన విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయన్నారు. కార్యక్రమంలో మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ సిహెచ్ లక్ష్మీ తులసి, ఉపాధ్యాయులు పి.రాంబాబు, ఎం.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

కనిగిరి, మేజర్‌న్యూస్: పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం ఉపాధ్యాయులు, మున్సిపల్, సచివాలయ సిబ్బందితో కలిసి ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ ఎక్కడికక్కడ విచక్షణ రహితంగా చెట్లను నరకడం వల్ల వాతావరణ సమతుల్యం దెబ్బతిని, పర్యావరణానికి తీవ్ర హాని కలుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మాణిక్యరావు ,ఇన్చార్జి ప్రధానో పాధ్యాయుడు యేసు రత్నం, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రమణారెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ షేక్ నాయబ్ రసూల్, హెల్త్ అసిస్టెంట్ చెన్నకేశవులు, మున్సిపల్ ఏఈ కోటేశ్వరరావు, వర్క్ ఇన్స్పెక్టర్ షర్ఫుద్దీన్, బొట్లు శ్రీనివాసులు, నవకు మార్, కరాటే మాస్టర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# కష్టజీవుల వాణి సీతారాం ఏచూరి: రమాదేవి

చీరాల, మేజర్‌న్యూస్: పార్లమెంటులో, ప్రజాక్షేత్రంలో దేశ ప్రజల ప్రయోజనాలు కాపాడటం, కష్టజీవుల ప్రయోజనాలపై చర్చ పెట్టడంలో సీతారాం ఏచూరి కార్మికులు, కూలీల ప్రతినిధిగా ఉపాధి హామీ చట్టం వంటి అనేక అంశాలను చర్చకు పెట్టి సాధించారని ఎస్ఎఫ్ఐ మాజీ నాయకురాలు, ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.రమాదేవి పేర్కొన్నారు. స్థానిక ఎన్జీవో భవన్లో ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు డి.విజయభాస్కర్ అధ్యక్షతన శుక్రవారం జరిగిన సీతారాం ఏచూరి సంతాప సభలో ఆమె మాట్లాడారు. సీతారాం ఏచూరి విద్యార్థి దశ నుండే రాజకీయాలలోకి వచ్చారని అన్నారు. సభలో ఎస్ఎఫ్ఐ ఉమ్మడి ప్రకాశం జిల్లా మాజీ కార్యదర్శి పి కొండయ్య, ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు ఎన్ బాబురావు,



మహిళా కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ డి నారపరెడ్డి, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి కుర్ర రామారావు, మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు భోగ్యం ఏడుకొండలు, బిసి ఫెడరేషన్ నాయకులు సిహెచ్ మస్తాన్ రావు, ఎస్ఎఫ్ఐ చీరాల నాయకులు సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టంపై అవగాహన

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయం నందు సమాచార హక్కు చట్టం -2005 పైన వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి అధికారులకు, గ్రామ స్థాయి అధికారులకు, రైతులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ సమాచార చట్టం ఉద్దేశం అధికార యంత్రాంగంలో పారదర్శక జవాబు దారి తనం తీసుకురావడం, అవినీతిని అరికట్టడం, ప్రభుత్వం కార్యక్రమాలు సమర్థవంతంగా నిర్వహించడం, పరిమిత ద్రవ్యవనరులను సమ



ర్థవంతంగా వినియోగించటం. సమాచార హక్కు చట్టం సామాన్యుడికి అధికారులకు మధ్య వారధిగా పనిచేస్తుందన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నాసర్ రెడ్డి మాట్లాడుతూ సమాచార హక్కు చట్టంలో దరఖాస్తు రుసుము ఎలా చెల్లించాలి, వచ్చి పోరుడికి సమాచార హక్కు చట్టం బ్రహ్మాస్త్రం లాంటిదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కిన్నెర శాంతి మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సెక్షన్ 5(1)మేరకు పిఐఓ/ఏపిఐఓ ఉంటారు. సమాచారం కొరకు సమాచారం తెలిపే బోర్డు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ చట్టాన్ని రాజ్యాంగం కల్పించిన ఈ హక్కును ఉపయోగించుకొని ఎలాంటి సమాచారాన్ని అయినా పొందవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, యంఇఓ మస్తాన్ నాయక్, హౌసింగ్ ఏఈ శివశంకర్, గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ ఉద్యాన సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గ శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పేదలకు సంక్షేమాన్ని అందించే మంచి ప్రభుత్వ పాలన కొనసాగుతుందని, బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యమని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. గిద్దలూరు పట్టణంలోని నగర పంచాయతీ కార్యాలయంలో 'ఇది మంచి ప్రభుత్వం' అనే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పేదలకు గత వైసీపీ ప్రభుత్వం అందించే సామాజిక పింఛన్లను రూ.3000 నుంచి ఒకేసారి రూ.4లకు పెంచి అత్యంత సాహోపేతమైన నిర్ణయం తీసుకున్నారనీ పేర్కొన్నారు. ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేసి ప్రజల ఆస్తులకు ముఖ్యమంత్రి చంద్రబాబు భద్రత కల్పించారన్నారు. పేదల ఆకలి తీర్చడానికి ప్రభుత్వం అన్న క్యాంటీన్ ద్వారా రూ.5 లకే కడుపు నిండా నాణ్యమైన భోజనం అందించే బృహత్తర కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా "అన్న క్యాంటీన్" లకు ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారని నిన్నటి రోజు వేలాది మంది ప్రజల మధ్య గిద్దలూరు పట్టణంలో అన్న క్యాంటీన్ ప్రారంభించటం జరిగిందన్నారు. గిద్దలూరు నగర పంచాయతీ ప్రాంగణంలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్ యాదవ్, కమిషనర్ వెంకటదాసు, గిద్దలూరు ఎమ్మార్వో ఆంజనేయరెడ్డి, మాజీ సర్పంచ్ దప్పిలి భాస్కర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేశావలి, పట్టణ కౌన్సిలర్లు, గిద్దలూరు ఎండీఓ, ఎంఈఓలు, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాలినేనికి సాదర ఆహ్వానం

**ప్రకాశంలో జనసేన వేగవంతంగా బలోపేతం**

**అక్టోబర్ మొదటి వారంలో ఒంగోలులో భారీ బహిరంగసభ**

**మీడియాతో జనసేన జిల్లా నేత జడ బాలనాగేంద్ర యాదవ్**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి జనసేనలోకి రావడం వలన ప్రకాశం జిల్లాలో జనసేన వేగవంతంగా బలోపేతం అవుతోందని జనసేన ప్రకాశం జిల్లా ప్రచారం కమిటి కో ఆర్డినేటర్ జడ బాలనాగేంద్రం అన్నారు. శుక్రవారం ఒంగోలులోని ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. బాలినేని రాకను ఆహ్వానిస్తున్నామన్నారు. రాష్ట్రంలో మొట్టమొదటిగా జనసేన పార్టీలోకి చేరికలు బాలినేనితోనే పాటు వారి అనుచరులను పవన్ కల్యాణ్ పార్టీలోకి ఆహ్వానిస్తారని తెలిపారు. అక్టోబర్ మొదటివారంలో భారీ బహిరంగ సభ ఒంగోలులో జరగనుందన్నారు. త్వరలో సభా వేదిక, తేదీని బాలినేని ప్రకటిస్తారని తెలిపారు. సభా ఏర్పాట్లను బాలినేని అనుచరులు, జనసేన జిల్లా నాయకులు సమన్వయంతో విజయవంతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండేపి సమన్వకకర్త కనపర్తి మనోజ్ కుమార్, శింగరాయకొండ మండల జనసేన అధ్యక్షులు అయినబత్తిన రాజేష్, తదితరులు ఉన్నారు. అనంతరం డొక్క సీతమ్మ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# స్వచ్ఛతహీసేవలో సర్పంచ్ ముత్యాల

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛతాహిసేవ కార్యక్రమం శుక్రవారం మండలంలోని అయ్యలూరివారిపల్లె పంచాయతీలో సర్పంచ్ ముత్యాల భారతి నారాయణరెడ్డి అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో స్వచ్ఛభారత్‌పై గ్రామస్థులకు అవగాహన కల్పించి అనంతరం గ్రామంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజలు స్వచ్ఛ అయ్యలూరివారిపల్లె పంచాయతీగా శుభ్రత పరిశుభ్రత పచ్చదనంలో ఆదర్శంగా ఉండే విధంగా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అదేవిధంగా రహదారుల వెంబడి మురుగునీరు, పిచ్చిమొక్కలు చెత్తాచెదారం లేకుండా చూడాలని అన్నారు. అదేవిధంగా గ్రామస్థులు తమ ఇంటి పరిసరాలలో మొక్కలునాటి పెంచాలని పచ్చదనంతో పర్యావరణాన్ని కాపాడుకొనుటకు ప్రతిఒక్కరు భాద్యతగా మొక్కలు నాటాలని స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ప్రజలు భాగస్వామ్యం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భారతి నారాయణరెడ్డి, కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్, గ్రామస్థులు పాల్గొన్నారు.

# సీతారాం ఏచూరికి ఘన నివాళి

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలో ప్రజా పోరాట యోధుడు సిపిఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. సిపిఎం పార్టీ మండల నాయకులు పట్టపు ప్రకాశం మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే నిరంతరం ప్రజా సమస్యలపై శ్రమిస్తూ విద్యార్థి, కార్మిక, రైతు తదితర బలహీన వర్గాల సమస్యలపై నిరంతరం కృషి చేసిన వ్యక్తిని కొనియాడారు. నమ్మిన సిద్ధాంతాల కోసం చివరి తుదిశ్వాస వరకు పార్టీలో కొనసాగారని తెలియజేశారు. మరణానంతరం తన పార్థీవ దేహాన్ని కూడా సమాజ సేవకే అంకితం చేసిన మహాయోధుడని తెలియజేశారు. కామ్రేడ్ ఏచూరి చనిపోవడం కార్మిక వర్గానికి ,వామపక్ష పోరాటాలకు తీరని లోటని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పట్టపు ప్రకాశం, కరుణ, పురిని గోపి, జాలరాం, వెంకటేశ్వర్లు, ప్రభాకర్ రావు, ఆదామ్, ఏసేబు, పురిని వెంకటేశ్వర్లు, పురిని మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు శారీరక మానసిక ఆహ్లాదాన్ని ఇస్తాయి

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: క్రీడలు శారీరకంగా మానసికంగా ఆహ్లాదాన్ని ఇస్తాయని కొత్తపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం.శ్రీదేవి అన్నారు. శుక్రవారం కొత్తపట్నం హైస్కూల్ నందు ఎస్‌జిఎఫ్ మండల స్థాయి క్రీడలను ఆమె లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలు కూడా విద్యార్థులకు అవసరమని మంచి క్రమశిక్షణతో పాటు ఆరోగ్యాన్ని అందిస్తా యన్నారు. పాఠశాల సక్రమంగా జరగాలంటే వ్యాయామ ఉపాధ్యాయుల పాత్ర ఎంతో అవసరం అన్నారు. వ్యాయామ ఉపాధ్యాయులు కేవలం ప్రార్ధనకు పరిమితం కాకుండా విద్యార్థులను క్రమశిక్షణలో ఉంచేందుకు తోడ్పాటు అందించాలని కోరారు. ఎస్ఎంసి చైర్మన్ వంశీకృష్ణ రెడ్డి మాట్లాడుతూ క్రీడలలో పాఠశాలను జిల్లా స్థాయిలో గుర్తింపు తీసుకురావాలని కోరారు. పెళ్లిరోజు అథ్లెటిక్స్ 100 మీటర్స్ 200, 400 ,800 మీటర్స్ రన్నింగ్ పోటీలు నిర్వహించారు. రెండవ రోజు ఖోఖో, కబడ్డీ, బాల్ బ్యాట్మెంటన్ జరుగుతాయి అన్నారు.

ఈ కార్యక్రమంలో పిడి అసోసియేషన్ మండల సెక్రెటరీ కొత్తపట్నం పిడి సాయి కిషోర్, ఫయాజ్, భాను ప్రతాప్, పాఠశాల పీడీలు మండలంలోని ఈతముక్కల, అల్లూరు, మోటుమాల, మల్లపాలెం కేజీబీవీ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సమాచారం పొందడం రాజ్యాంగం కల్పించిన హక్కు

కొమరోలు, మేజర్‌న్యూస్: సమాచారం పొందడం అనేది రాజ్యాంగం కల్పించిన హక్కు అని వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బాలు నాయక్ శుక్రవారం కొమరోలు లోని మండల వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమాచార హక్కు చట్టం అవగాహన కార్యక్రమంలో తెలియజేశారు.

సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి స్థానిక వ్యవసాయ అధికారి రాజశ్రీ అధ్యక్షత వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ సమాచార హక్కు చట్ట ప్రకారం సెక్షన్ 3లో సమాచారం పొందడం అనేది రాజ్యాంగం కల్పించిన హక్కు అని దీనిని పొందే విధానం సమాచార హక్కు చట్టంలో ఉండే సెక్షన్లను వివరిస్తూ సమాచారాన్ని ఏ విధంగా సులభంగా పొందవచ్చు తెలియజేయడం జరిగింది. ఈ చట్టం ముఖ్య ఉద్దేశం అధికార యంత్రాంగం పారదర్శకత్వం తీసుకురావటం, అవినీతిని అరికట్టడం, ప్రభుత్వం, వాటి విభాగాలు ప్రజలకు జవాబు దారితనంగా ఉండటానికి ఈ చట్టాన్ని రూపొందించడం జరిగిందని, సమాచార హక్కు చట్టాన్ని దుర్వినియోగపరచకుండా, సమాచారాన్ని సులభతరంగా పొంది సద్వినియోగపరచాలని వారు సూచించారు.

కార్యక్రమంలో స్థానిక ఐకెపి ఎపిఎం పాండురంగ ప్రసాద్, వ్యవసాయ శాఖ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పోషకాహారంపై గర్భిణులకు అవగాహన

కనిగిరి, మేజర్‌న్యూస్: మండలంలోని కంచర్లవారిపల్లి అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం పోషకాహారం పై గర్భిణులు, బాలింతలకు ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎం.వి.ఎస్. పార్వతి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అంగనవాడి కేంద్రంలో పోషక పదార్థాలతో లోగోను ప్రదర్శించి, పోషకాహార ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే పోషకాహారంతో పాటు తృణ, పప్పు ధాన్యాలు, ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు తీసుకోవడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారన్నారు. పిల్లలకు అక్షరాభ్యాసం చేయించి ఆశీర్వదించారు. గర్భిణీ స్త్రీలకు సీమంతం చేశారు. రాగి పిండితో రాగి లడ్డు ఎలా తయారు చేయాలో కార్యకర్తలు స్టవ్ మీద చేసి చూపించారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. కేంద్రంలో పరిసరాను శుభ్రం చేసిన అనంతరం గ్రామంలో పోషకాహార ప్రాముఖ్యతను తెలియజేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్కే బి.శాంతకుమారి, కార్యకర్తలు కళ్యాణి, సరస్వతి, ధనమ్మ, సుజాత, జ్యోతి, రవణమ్మ, భాగ్యలక్ష్మి హెల్పర్ ధనలక్ష్మి గర్భవతులు, బాలింతలు, పిల్లలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

**: కోటపాటి జనార్ధన్ :**

పామూరు, మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరూ విరివిరిగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్దన్ రావు అన్నారు. స్వచ్ఛతహి సేవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని బొట్లగూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లి పేరుతో ఒక మొక్క కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కోటపాటి జనార్దన్ రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తల్లి పేరుతో ఒక మొక్క కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ విరివిరిగా మొక్కలు నాటాలన్నారు. భావితరాల మనుగడకు మొక్కలు నాటి పెంచాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు యారవ శ్రీనివాసులు, ఎలమందల రహీముల్లా, అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, కోటపాటి రాజా, కోటపాటి నరసింహారావు, కోట చిన్న వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు ఎమ్మెల్యే ఇంటూరి ఆర్థిక సాయం



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కరేడు పంచాయతీ కొత్తపల్లెపాలెం గ్రామానికి చెందిన తెలుగు దేశం పార్టీ సీనియర్ కార్యకర్త గొల్లపోతు జాలయ్య ఇటీవల గుండిపోటుతో మృతి చెందిన విషయం తెలిసిందే. కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు శుక్రవారం జాలయ్య ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. జాలయ్య భార్య మహాలక్ష్మికి ఆర్థిక సహాయం అందజేశారు. కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట టిడిపి నాయకులు నాయుడు కోటయ్య, మహాప్రసాదు, కొక్కిలిగడ్డ జయరామ్, సంకే వెంకటేశ్వరరావు, గొల్లపోతు వెంకటేశ్వర్లు, నాగరాజు, సురేష్, అప్పాడి ప్రసాద్, సింగోతు రాములు, ఏడుకొండలు, ఉయ్యాల మహేష్ ఉన్నారు.

# గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కరేడు పంచాయతీలో కొత్తపల్లెపాలెం అంగన్వాడి కేంద్రం నందు పౌష్టికాహార మాసోత్సవాలు సి.డి.పి.ఓ టి.అరుణ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలకు బాలిం తలకు పౌష్టికాహారం గురించి వివరించారు. రక్తహీనతను నివారించడానికి పోషకాలతో కూడిన ఆహారం తీసుకో వాలని చెప్పారు. పరిసరాల పరిశుభ్రత, 1000 రోజుల సంరక్షణ గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వై జర్ నాగలక్ష్మి వైద్య, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

